www.vishalabharati.com
epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్
23.02.2024
సంపుటి:2 సంచిక: 132

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక



## యువనేతకు మతి చెడింది

- వారణాసికి చెందిన యువత తాగి పడుకున్నారు అంటారా?
- కాశీ, అయోధ్యలో జరిగిన అభివృద్ధి పట్టదా?
- కాంగ్రెస్ కబంధ హస్తాల్లో యూపీకి జరిగిన మేలేంటి?
- రాహుల్ గాంధీపై ప్రధాని మోడీ పరోక్ష విమర్శలు

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వారణాసిలో కొందరు యువకులు మద్యం సేవించి రహదారి మీద పడుకున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆ కామెంట్లను ప్రధాని మోదీ ధీటుగా తిప్పి కొట్టారు. వారణాసిలో శుక్రవారం జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడారు. 'వారణాసికి చెందిన యువత తాగి పడుకున్నారా..? అలా మాట్లాడిన వారికి మతి చెడింది. కాంగ్రెస్ యువరాజు తమ సొంత గడ్డకు చెందిన ప్రజలను అవమానించారు. అలా మాట్లాడటం తగదు. గత రెండు దశాబ్దాలుగా మోదీని తిడుతున్నారు. ఇప్పుడు వారి నిరాశ, నిస్పృహను వారణాసి యువతపై చూపిస్తున్నారు అని' మోదీ మండిపడ్డారు. ఎక్కడ రాహుల్ గాంధీ పేరును ప్రస్తావించకుండా తీవ్ర విమర్శలు చేశారు. వారణాసి యువతకు రాహుల్ గాంధీ, ఇండియా కూటమి చేసిన అవమానాన్ని తాను ఎప్పటికీ మరచిపోలేనని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. వారణాసి యువత ప్రతిభ చూసి వారు భయ పడుతున్నారని విమర్శించారు. కాశీ, అయోధ్యలో జరిగిన అభివృద్ధి వారికి ఏ మాత్రం ఇష్టం లేదని మోదీ స్పష్టం చేశారు. కాంగ్రెస్ కబంధ హస్తల్లో ఉత్తర ప్రదేశ్ చిక్కిందని మండిపడ్డారు. అవినీతితో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉత్తర ప్రదేశ్ నిలిచిందని మండిపడ్డారు. బీజేపీ హయాంలో జరుగుతోన్న అభివృద్ధిని చూసి ఓర్వడం లేదని మోదీ విరుచుకుపడ్డారు.

# రూ. 500 గ్యాస్ సిలిండర్..
# 200 యూనిట్ల కరెంట్ ఫ్రీ!

## 27 నుంచి మరో 2 గ్యారంటీలు అమలు

- స్కీమ్స్ ఓపెనింగ్‌కు రానున్న ప్రియాంక గాంధీ
- 2 లక్షల రుణమాఫీపై త్వరలో శుభవార్త
- మార్చి 2న 6 వేల ఉద్యోగాల భర్తీ చేస్తాం
- కాళేశ్వరం అవినీతిపై జ్యుడీషియల్ ఎంక్వైరీ
- సమ్మక్క, సారలమ్మ స్ఫూర్తితోనే గత ప్రభుత్వంపై కొట్లాడి గెలిచినం
- వారి దీవెనలతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం
- వనదేవతలను దర్శించుకున్న సీఎం రేవంత్‌రెడ్డి
- అమ్మవార్లకు నిలువెత్తు బంగారం సమర్పణ

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలలో భాగంగా రూ.500కే గ్యాస్ సిలిండర్, తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి పేదవానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చే కార్యక్రమాన్ని ఈ నెల 27వ తేదీన ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ముఖ్య అతిథిగా హాజరవుతారని సీఎం వెల్లడించారు. రాష్ట్రంలో ఉన్న చిక్కుముడులు విప్పుతూ, ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నామని, ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామన్నారు. మేడారం మహా జాతర సందర్భంగా సమ్మక్కసారలమ్మలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిలువెత్తు బంగారం (బెల్లం), పసుపు, కుంకుమ, గాజులు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిహామీని అమలు చేస్తామన్నారు. రైతులకు ఇచ్చిన రూ.2లక్షల రుణమాఫీనిపై బ్యాంకులతో చర్చిస్తున్నామని, త్వరలోనే రైతులకు మంచి శుభవార్త చెప్పబోతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సుప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.పది లక్షలకు పెంచామని గుర్తు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతిహామీని అమలు చేస్తామని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే 25 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, 6,956 మంది స్టాఫ్ నర్సుల నియామకం, 441 సింగరేణి ఉద్యోగులు, 15 వేల పోలీసు, ఫైర్ డిపార్టుమెంట్ ఉద్యోగాలు భర్తీ చేశామని

మిగతా 2లో



### సమ్మక్క-సారలమ్మల స్ఫూర్తితో...

సమ్మక్క-సారలమ్మ ఆశీర్వాదంతోనే తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో మంచి వర్షా లు పడి పాడిపంటలతో ప్రజలు విలసిల్లాలని, తెలంగాణలోని నాలుగు కోట్ల ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని సమ్మక్క సారలమ్మను వేడుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ ప్రాంతంతో, ఈ ప్రాంత శాసనసభ్యురాలు, మంత్రి సీతక్కతో తనకున్న వ్యక్తిగత అనుబంధం.. రాజకీయంగా తామిద్దరం కలిసి చేసిన ప్రయాణం అందరికీ తెలుసని ముఖ్యమంత్రి అన్నారు. తాము ఏ ముఖ్య కార్యక్రమం తీసుకున్నాఇక్కడ సమ్మక్క-సారలమ్మ ఆశీస్సులు తీసుకొనే మొదలుపెట్టామన్నారు. 2023, ఫిబ్రవరి ఆరో తేదీన హాత్ సే హాత్ జోడోను ఇక్కడ నుంచే ప్రారంభించామని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ప్రజా తీర్పు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉంటుంది.. కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వ ఏర్పడుతుందని తాము ఆనాడే చెప్పామన్నారు. రాబోయే సమ్మక్క సారలమ్మ జాతరను భక్తులకు అసౌకర్యం కలగకుండా, అన్నిరకాల ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించి చేస్తామని ఆనాడే చెప్పామని, అలానే చేశామన్నారు. అమ్మల ఆశీస్సులతో సీతక్క, కొండా సురేఖ మంత్రులయ్యారని, తమందరికీ వివిధ హోదాలు, బాధ్యతలు వచ్చాయనన్నారు. ఆ బాధ్యతతోనే సుమారు ఒక కోటి యాభై లక్షల మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగొద్దని, ఏర్పాట్లలో లోపం ఉండదనే ఉద్దేశంతో తమ ప్రభుత్వం రూ.110 కోట్లను జాతరకు కేటాయించిందని ముఖ్యమంత్రి తెలిపారు.



## కంటోన్మెంట్ ఎమ్మెల్యే దుర్మరణం

- ఓఆర్ఆర్‌పై రేలింగ్‌ను ఢీకొట్టిన కారు
- డ్రైవర్ ఓవర్ స్పీడ్, నిద్ర మత్తే కారణం
- స్పాట్‌లోనే చనిపోయిన లాస్య నందిత
- ఎమ్మెల్యే అయినప్పటి నుంచి వెంటాడిన మృత్యువు
- లాస్య మృతి పట్ల ప్రముఖుల సంతాపం
- భౌతిక కాయానికి సీఎం, మాజీ సీఎం, మంత్రుల నివాళులు
- అధికార లాంచనాలతో అంత్యక్రియలు
- ప్రమాదంపై పోలీసుల దర్యాప్తు

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత దుర్మరణం చెందారు. శుక్రవారం తెల్లవారు జామున ఓఆర్ఆర్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎమ్మెల్యే స్పాట్‌లోనే చనిపోయారు. పటాన్‌చెరూ సమీపంలో ఓఆర్ఆర్‌పై ఆమె ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి రెయిలింగ్‌ను ఢీకొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడిన ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. కారు డ్రైవర్‌కు తీవ్రంగా గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. డ్రైవర్‌ను దవాఖానకు తరలించారు. దైవదర్శనానికి వెళ్లివస్తుండగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తున్నది.

మిగతా 2లో



## ఢిల్లీ లిక్కర్ కేసులో కీలక పరిణామం..

### కవితను నిందితురాలిగా చేర్చిన సీబీఐ

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

ఏడాదిగా స్తబ్దుగా ఉన్న లిక్కర్ కేసు మరోసారి సంచలనాలు రేపుతోంది. కవిత ఢిల్లీ పీఏ అప్రూవర్‌గా మారడంతో.. ఆమెను నిందితురాలిగా చేరుస్తూ సీబీఐ నోటీసులిచ్చింది. ఢిల్లీలో విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొంది. అయితే.. ఇదంతా బీజేపీ, బీఆర్ఎస్ ప్లాన్, సింపతీ డ్రామా అని కొట్టి నేతలు కొట్టిపరేస్తున్నారు. ఢిల్లీ లిక్కర్ కేసులో ఏడాది గ్యాప్ తర్వాత ఎమ్మెల్సీ కవితకు సీబీఐ నోటీసులు ఇవ్వడమే కాదు, ఆమెను నిందితురాలిగా పేర్కొనడం ఇప్పుడు కలకలం రేపుతోంది. గతంలో ఇంటికొచ్చి స్టేట్‌మెంట్ తీసుకున్న సీబీఐ... ఈ 26న ఢిల్లీకి రావాలని, తమ ఎదుట విచారణకు రావాలంటూ నోటీసులు ఇచ్చింది. ఈ కేసులో కవితను నిందితురాలిగా చేర్చి 41A కింద సీబీఐ నోటీసులు ఇచ్చింది. గతంలో సమాచారం కోసం కవితను హైదరాబాద్‌లోని తన ఇంటికి వచ్చి 160 సీఆర్‌పీసీ

మిగతా 2లో

## సాగర్‌లో నీటికుక్కల సందడి

### సడెన్‌గా చూసిన పర్యాటకుల స్టన్ • అరుదైన దృశ్యాలతో ఫుల్‌ఎంజాయ్

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జున సాగర్ జలాశయంలో నీటి కుక్కలు సందడి చేశాయి. అటు భూమి మీద ఇటు నీటిలో ఉండగలిగే ఉభయచరాల్లో నీటికుక్కలు కూడా ఒకటి. అరుదుగా కనిపించే నీటి కుక్కలు నాగార్జున సాగర్ రిజర్వాయర్ లో శుక్రవారం దర్శనమిచ్చాయి. సాధారణంగా సముద్ర తీర ప్రాంతాల్లో అరుదుగా కనిపించే జీవులు ఈ నీటికుక్కలు. జలాశయంలో నీటి కుక్కలు కలియతిరుగుతూ వీక్షకులకు కనువిందు చేశాయి. సాగర్ లోని వీఐపీ శివాలయం పుష్కర ఘాట్ వద్ద నీటి కుక్కలు కనిపించడంతో సందర్శకులు పెద్ద ఎత్తున ఫొటోలు, వీడియోల్లో వాటిని బంధించారు. కనుమరుగైపోతున్న

మిగతా 2లో





### వనదేవతలను దర్శించుకున్న
## గవర్నర్ తమిళిసై

- స్వాగతం పలికిన మంత్రి సీతక్క, ఆఫీసర్లు
- అమ్మవార్లకు బంగారం సమర్పించిన గవర్నర్
- కేంద్రమంత్రి అర్జున్‌ముండా కూడా అమ్మవార్లకు పూజలు

వివరాలు 2లో

## రెండ్రోజుల్లో కేజ్రీవాల్ అరెస్ట్

- బీజేపీ భారీ కుట్ర
- ఇండియా కూటమిని బీజేపీ జీర్ణించుకోలేకపోతున్నది
- కాషాయపార్టీలకు బెదిరింపులకు భయపడం
- ఆప్ నేత గోపాల్ రాయక్ విమర్శలు

వివరాలు 2లో

## కులగణనతోనే బీసీలకు న్యాయం



- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- కులగణన తీర్మాణం చరిత్రాత్మకం
- బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

వివరాలు 2లో



## ఢిల్లీ పదవికి మల్లు రవి గుడ్‌బై..

- ఎంపీ టికెట్‌పై హాట్ కామెంట్స్
- నాగర్‌కర్నూల్‌ఎంపీగా గెలుస్తానని ధీమా
- సీఎం రేవంత్‌రెడ్డికి రాజీనామా ఇచ్చానని వెల్లడి

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవి తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన కీలక నిర్ణయం తీసుకున్నారు. జడ్చర్లలో మల్లు రవి

మిగతా 2లో

# రూ. 500 గ్యాస్ సిలిండర్.. 200 యూనిట్ల కరెంట్ ఫ్రీ !




**మొదటిపేజీ తరువాయి**

ముఖ్యమంత్రి తెలిపారు. మార్చి 2వ తేదీన మరో 6 వేలపైచిలుకు ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నామన్నారు. రెండు లక్షల ఖాళీలు భర్తీ చేస్తామని చెప్పామో...దానికి తగినట్లు 25 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, వాటిని ప్రజలకు కనిపించేలా..కుళ్లుకుంటున్న వారికి వినిపించేలా ఎల్‌బీ స్టేడియంలోనే వేలాది మంది సమక్షంలో వారికి నియామక పత్రాలు ఇచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు. ఉద్యోగాలు ఇచ్చినా ఇవ్వలేదంటూ మామాఅల్లుళ్లు,తండ్రీకొడుకలు తమ ప్రభుత్వంపై గోబెల్స్‌లా అబద్ధపు, తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో యువకులకు ఉద్యోగాలు కల్పించేందుకు పది స్కిల్ యూనివర్సిటీలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

# ఢిల్లీ లిక్కర్ కేసులో కీలక పరిణామం..

**మొదటిపేజీ తరువాయి**

కింద ప్రశ్నించింది సీబీఐ. 2022 డిసెంబర్‌లో కవితను ప్రశ్నించింది సీబీఐ. ఇదే కేసులో ఇప్పటికే మూడుసార్లు కవితను ఈడీ కూడా విచారించింది. లిక్కర్ కేసులో కీలక నిందితులు అప్రూవర్లుగా మారడంతో.. వారి స్టేట్మెంట్స్ ఆధారంగా కవితకు నోటీసులు జారీ చేసింది సీబీఐ. లిక్కర్ కేసులో నిందితులు మాగుంట రాఘవ, శరత్ చంద్రారెడ్డితో పాటు.. కవిత ఢిల్లీ పీఏ అశోక్ కౌశిక్ అప్రూవర్‌గా మారడంతో.. కేసు కీలక మలుపు తిరిగింది. పీఏ అశోక్ జడ్జి ముందు సంచలన విషయాలు చెప్పాడు. లిక్కర్ వ్యవహారంలో.. పలువురికి ముడుపులు అందించినట్టు అంగీకరించాడు. దీంతో.. అశోక్‌ను, కవితను నిందితులుగా చేర్చి.. విచారించేందుకు సిద్ధమైంది సీబీఐ. అశోక్ ఇచ్చిన సమాచారంతో కవితను ప్రశ్నించే అవకాశం ఉంది. కవితకు సీబీఐ నోటీసులపై స్పందించారు కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి. కవితను అరెస్ట్ చేస్తే కేసీఆర్ ఫ్యామిలీ రోడ్డెక్కుతుందని, సింపతీతో బీఆర్ఎస్ ఎంపీ సీట్లు గెలిచే ప్లాన్ చేస్తోందన్నారు జగ్గారెడ్డి. కాంగ్రెస్‌కి వచ్చే ఎంపీ సీట్లు గండికొట్టేందుకు బీజేపీబీఆర్ఎస్ ఈ ప్లాన్ చేశాయన్నారు జగ్గారెడ్డి. లిక్కర్ కేసులో ఈడీ నోటీసుల్ని ఇప్పటికే.. సుప్రీంలో సవాల్ చేశారు కవిత. ఆ పిటిషన్‌కి సంబంధించి ఈ నెల 28న విచారణ ఉంది. ఈ గ్యాప్‌లో వచ్చిన సీబీఐ నోటీసులకు కవిత స్పందిస్తారా.. విచారణకు వెళ్తారా లేదా అన్నది ఉత్కంఠగా మారింది. సుప్రీంలో విచారణ ఉండటంతో.. కవిత సీబీఐ విచారణకు గైర్హాజరు అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. సుప్రీంలో కేసు విచారణ తర్వాతే సీబీఐ విచారణకు వెళ్తానని.. ఢిల్లీ హైకోర్ట్ లో కవి పిటిషన్ వేసే అవకాశం ఉంది.

## వనదేవతలను దర్శించుకున్న
# గవర్నర్ తమిళిసై

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణ కుంభమేళ మేడారం సమ్మక్క సారలక్క జాతర ఘనంగా జరుగుతోంది . ఆదివాసీ జాతరలో అతి ముఖ్యమైన కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. వనదేవత సమ్మక్కను మేడారం గద్దెలపైకి చేర్చారు. జాతర నేపథ్యంలో అడవి అంతా భక్తజన సందోహంతో నిండిపోయింది. చుట్టుపక్కల రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు మేడారం చేరుకొని వనదేవతలను దర్శించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ కూడా వనదేవతలను దర్శించుకొని బంగారం సమర్పించారు. శుక్రవారం ఉదయం 11:05 గంటలకు హెలికాప్టర్ ద్వారా కేంద్ర గిరిజన శాఖ మంత్రి అర్జున్ ముండా, గవర్నర్ తమిళిసై మేడారం చేరుకున్నారు. వీరికి మంత్రి సీతక్క ఈటెల రాజేందర్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితర ఉన్నతాధికారులు సాదర స్వాగతం పలికారు. అనంతరం వనదేవతల దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ అక్కడ బంగారం సమర్పించారు. ఈ సందర్భంగా గవర్నర్‌మాట్లాడుతూ.. భారత ప్రజలు, గిరిజన ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. గిరిజన సోదరులకు మేడారం సమ్మక్క సారక్క జాతర శుభాకాంక్షలు తెలిపారు. మూడు జాతరాలను దర్శించుకోవడం చాలా సంతోషం. అదృష్టంగా భావిస్తున్నానని గవర్నర్ అన్నారు.

# రెండ్రోజుల్లో కేజ్రీవాల్ అరెస్ట్

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్కు వరసగా ఈడీ నోటీసులు ఇస్తుండటం.. ఆయన విచారణకు వెళ్లకుండా దుమ్మ కొడుతుండటం తెలిసిందే. కాగా ఈ నేపథ్యంలో అర్వింద్ కేజ్రీవాల్ అరెస్ట్ కాబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. తాజాగా ఢిల్లీ మంత్రి ఇందుకు సంబంధించిన కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ మంత్రి, ఆప్ నేత గోపాల్‌రాయ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సీబీఐ నోటీసులు ఇప్పించి, ఆయన్ను అరెస్టు చేయించాలని కుట్ర పన్నుతోందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందుకోసం సీబీఐ నోటీసులు సిద్ధం చేస్తోందని వెల్లడించారు. ఈ మేరకు మీడియాతో మాట్లాడారు. 'విపక్షాలు 'ఇండియా' కూటమిని ఏర్పాటుచేసిన దగ్గరినుంచి బీజేపీ కంటిమీద కునుకు లేదు. సీబీఐ ద్వారా ఒక నోటీసు ఇప్పించి, కేజ్రీవాల్‌ను అరెస్టు చేయాలని అధికార బీజేపీ ప్లాన్ చేస్తోంది. సీఆర్‌పీసీ 41ఏ కింద నోటీసు సిద్ధం చేశారని మాకు తెలిసింది. ఈడీ నోటీసుల ద్వారా వాళ్ల పాచిక పారలేదు. ఇప్పుడు సీబీఐని దుర్వినియోగం చేయాలని ప్లాన్ వేశారు. దర్యాప్తు సంస్థలు ఆప్ నేతలతో సంబంధం ఉన్న ప్రాంతాల్లో సోదాలు నిర్వహించాయి. కానీ అవినీతి జరిగినట్లు ఒక్క ఆధారాన్ని గుర్తించలేకపోయాయి' అని గోపాల్ రాయ్ వెల్లడించారు. ఈ బెదిరింపులకు ఆప్ ఎప్పటికీ భయపడదని స్పష్టం చేశారు. 'ఇండియా' కూటమిలో భాగంగానే తాము ఎన్నికల్లో పోటీ చేస్తామని, తమను ఎవరూ ఆపలేరని వ్యాఖ్యానించారు. ఆప్‌కాంగ్రెస్ పొత్తుతో బీజేపీ భయపడుతోందని మరో మంత్రి సౌరభ్ భరద్వాజ్ అన్నారు. రెండు పార్టీల మధ్య పొత్తు తుదిదశకు చేరుకుందన్న వార్తలు మొదలుకాగానే.. ఈడీ నుంచి కేజ్రీవాల్‌కు ఏడో నోటీసు వచ్చిందని ఆరోపించారు. ఈ రోజు ఆయనకు సీబీఐ నోటీసులు రానున్నట్లు తెలిసిందన్నారు. రెండు మూడు రోజుల్లో ఆయన్ను అరెస్టు చేయనున్నారు. 'ఆప్, కాంగ్రెస్ మధ్య పొత్తు ఖాయమైతే.. కేజ్రీవాల్ అరెస్టు అవుతారని మాకు సందేశాలు వస్తున్నాయి. మీరు కావాలంటే ఆయన్ను అరెస్టు చేసుకోండి.. కానీ పొత్తు మాత్రం ఉంటుంది' అని స్పష్టం చేశారు. ఆయన్ను అదుపులోకి తీసుకుంటే వీధుల్లో ప్రజల సునామీ వస్తుందని మరో నేత సందీప్‌పాథక్ వ్యాఖ్యలు చేశారు.

# కులగణనతోనే బీసీలకు న్యాయం

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

బీసీ సబ్ ప్లాన్ కావాలంటే కుల గణన జరగాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అభిప్రాయపడ్డారు. శుక్రవారం సాయంత్రం సచివాలయంలో జరిగిన కులగణన సమావేశంలో ఆయన పలు అంశాలపై బీసీ మేధావులతో, అధికారులతో చర్చించి మాట్లాడారు. "దేశ సంపద కొద్ది మంది చేతుల్లోనే ఉంది. ఎక్కువ మంది ప్రజలు కనీస అవసరాలు కూడా తీర్చుకోలేకపోతున్నారు. ఈ అంతరాలు తొలగి పోవాలంటే కులగణన జరగాల్సిందే. కులగణనకు సంబంధించి వివిధ రాష్ట్రాలతో పాటు బీహార్‌లో ఎటువంటి న్యాయపర చిక్కులు లేకుండా, విజయవంతంగా సర్వే జరిగి చట్టరూపం దాల్చిన తీరును ఆయన అధికారులు అడిగి తెలుసుకున్నారు. కులగణనకు సంబంధించి రాష్ట్ర క్యాబినెట్ కట్టుబడి ఉందన్నారు. తెలంగాణలో అధికారంలోకి రాగానే కుల గణన చేపడుతామని దేశానికి ఆదర్శంగా నిలుస్తామని అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ స్పష్టం చేశారు" అని డిప్యూటీ సీఎం బీసీ నేతలకు వివరించారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌మాట్లాడుతూ.. అసెంబ్లీలో కులగణన తీర్మానం ప్రవేశపెట్టడం ద్వారా ఒక ఘట్టం ముగిసిందని బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మేం నిజాయితీగా ఉన్నామని.. క్యాబినెట్లో ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా కులగణన తీర్మానాన్ని ఆమోదించామన్నారు. ఈ విషయాన్ని పబ్లిక్ డిమాండ్‌లో పెట్టామని మంత్రి తెలిపారు. కులగణన తీర్మానం చారిత్రాత్మకం.. దీన్ని స్వాగతిస్తున్నట్లు బీసీ మేధావులు చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంతో మరో 15 ఏళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి ఉంటుందని పలువురు అభిప్రాయపడ్డారు.


# కంటోన్మెంట్ ఎమ్మెల్యే దుర్మరణం

**మొదటిపేజీ తరువాయి**

సీనియర్ నేత, ఎమ్మెల్యే సాయన్న మరణంతో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఆయన కూతురు లాస్య నందితకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కంటోన్మెంట్ సీటు ఇచ్చారు. బీజేపీ అభ్యర్థిపై ఆమె విజయం సాధించిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యే లాస్య నందిత ఇటీవల ఓ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. నల్లగొండలో బీఆర్ఎస్ బహిరంగసభకు హాజరై తిరిగి వస్తుండగా నార్కట్‌పల్లి సమీపంలోని చెర్లపల్లి వద్ద ఆమె ప్రయాణిస్తున్న కారును ఆటో ఢీకొట్టింది. ఇంతలోనే మరో రోడ్డు ప్రమాదంలో ఆమె ప్రాణాలు కోల్పోయారు.





### రాజకీయ ప్రస్థానం..

లాస్య నందిత.. 1987లో హైదరాబాద్‌లో జన్మించారు. కంప్యూటర్ సైన్స్‌లో బీటెక్ పూర్తిచేశారు. అనంతరం 2015లో రాజకీయాల్లోకి ప్రవేశించారు. అదే ఏడాది జరిగిన కంటోన్మెంట్ బోర్డు ఎన్నికల్లో ఆమె ఓడిపోయారు. 2016లో తన తండ్రి, అప్పటి ఎమ్మెల్యే సాయన్నతోపాటు బీఆర్ఎస్‌లో చేరారు. 2016- 20 మధ్య కవాడిగూడ కార్పొరేటర్‌గా పనిచేశారు. 2021లో జరిగిన జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కవాడిగూడ నుంచి పోటీచేసి ఓడిపోయారు. తండ్రి మరణంతో 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కంటోన్మెంట్ నుంచి పోటీచేసి విజయం సాధించారు.

### లాస్య భౌతికకాయం వద్ద సీఎం నివాళులు

కార్ఖానాలోని నివాసంలో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత భౌతికకాయం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. ఆయన వెంట మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్, శ్రీధర్‌బాబు ఉన్నారు. వారంతా లాస్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. లాస్య కుటుంబసభ్యులను సీఎం రేవంత్ రెడ్డి ఓదార్చారు. మరోవైపు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను ఓదార్చారు.

### గాంధీ వైద్యుల రిపోర్టు..

**లాస్య నందిత తలకి తీవ్రగాయాలు అయ్యాయని గాంధీ వైద్యులు తెలిపారు. ఆమె దవడ ఎముక విరిగిందన్నారు. నందిత ఎడమకాలు ఎముక, ఛాతి ఎముకలు విరిగాయని గాంధీ వైద్యులు వివరించారు. లాస్య నందిత కుటుంబ సభ్యులతో బాసర వెళ్లారని నందిత సోదరి వాణి తెలిపారు. రెండు కార్లలో బాసరకు కుటుంబ సభ్యులు వెళ్లారన్నారు. నందిత, డ్రైవర్ ప్రయాణిస్తున్న కారుకు ప్రమాదం జరిగినట్లు వివరించారు.**

### గవర్నర్ సంతాపం

లాస్య నందిత మృతి పట్ల గవర్నర్ తమిళిసై సంతాపం తెలిపారు. అధికార లాంఛనాలతో లాస్య నందిత అంత్యక్రియలు నిర్వహించామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. లాస్య నందిత అంత్యక్రియలు అధికార లాంఛనాలతో నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారన్నారు. కారు లారీని ఢీకొట్టిన తర్వాత రెయిలింగ్‌కు తగిలిందని, ఏసీపీ చెప్పారన్నారు. సీట్ బెల్ట్ పెట్టుకోలేదని ఏసీపీ తెలిపారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. భౌతికకాయానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, కేశవరావు, కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి నివాళులు అర్పించారు. అధికార లాంఛనాలతో లాస్య నందిత అంత్యక్రియలు ఏర్పాట్లపై హైదరాబాద్ కలెక్టర్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. బీఆర్ఎస్, బీజేపీ, టీడీపీ నేతలు సంతాపం తెలిపారు. లాస్య నందిత మృతి పట్ల టీడీపీ అధినేత చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, లోకేశ్‌బాబు తదితరులు సంతాపం తెలిపారు.

### పోలీసులు దర్యాప్తు

ఎమ్మెల్యే లాస్య నందిత ప్రమాద ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నందిత మృతిపై వివిధ కోణాల్లో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. తెల్లవారుజామునే ప్రమాదం జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. డ్రైవర్ నిద్రమత్తు, వేగం కారణంగా ప్రమాదం జరిగి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. రెయిలింగ్‌ను ఢీకొట్టిన కారు ముందు భాగం, ప్రమాద తీరును పోలీసు బృందాలు పరిశీలిస్తున్నాయి.

### లాస్య కు ప్రాణ సంకటంగా ఆకాశ్?

ఆకాశ్‌లాస్య నందితకు దూరపు బంధువు అని తెలుస్తోంది. కాగా ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత ఆమెవద్ద డ్రైవర్ గా పని చేసేందుకు వచ్చినట్లు సమాచారం. గతం లో లాస్య వద్ద పనిచేసిన అనీల్ ఆమె గెలుపు కోసం పనిచేశాడు. గెలిచిన తర్వాత ఉన్న ఫలంగా దూరం కావడంతో ఆమెకు కష్టాలు మొదలయ్యాయి. అందుకు కారణం ఆకాశ్ అని లాస్య దగ్గరి బంధువులు తెలిపారు. ఆకాశ్‌రాకతో లాస్య షెడ్యూల్ మొదలు అన్ని తానే చూసుకోవడం ప్రారంభించారు. అంతే అన్నీ తానయ్యాడు. కానీ తన వల్ల నష్టం జరగనుందన్న విషయాన్ని మాత్రం తెలుసుకోలేకపోయింది. అంతలోనే తన ప్రాణాలు కోల్పోయింది. ఒక వైపు పీఏగా మరో వైపు డ్రైవర్ గా పనిచేస్తున్న ఆకాశ్ తీరుతో ప్రమాదాలు కొనితెచ్చుకుంది. నల్లగొండ జిల్లాలో నిర్వహించిన కేసీఆర్ సభకు హాజరైన లాస్య తిగురుప్రయాణం లో టోల్ గెట్ వద్ద కారు ప్రమాదానికి గురైంది. స్వల్ప గాయాలతో లాస్య బయటపడింది. అంతకు ముందు ఓ ప్రయివేట్ హాస్పిటల్‌కార్యక్రమానికి హాజరైన ఆమె లిఫ్ట్ లో ప్రయాణం చేస్తుండగా ఒక్కసారిగా కిందకు పడిపోయింది. అప్పుడు ప్రాణాలతో క్షేమంగా బయటికి వచ్చింది. కానీ మూడోసారి మాత్రం ఆ ప్రమాదం తన ప్రాణాలను బలితీసుకుంది. అందుకు కారణం వాహనం అత్యంత వేగంగా దూసుకుపోవడమే అని ఆ ప్రమాద స్థలం లో వాహనం నుజ్జునుజ్జైన తీరును చూస్తే అర్థమవుతుంది.

### అలోఖ్య మాటలు..

అలోఖ్య పదేండ్ల చిన్నారి. స్కూల్ లో చివరి రోజు, సెలువులు రావడంతో, లాస్య నందిత తో కలిసి కారులో ప్రయాణం చేయాల్సి వచ్చింది. కానీ కొన్ని కారణాలతో అలోఖ్య లాస్య కారులో నుంచి దిగి మరో కారులో కి చేరింది. ఇలా కారు దిగి మరో కారులో చేరిన తర్వాత లాస్య కారు స్పీడ్ పెరగడం.. రయ్యిమంటూ దూసుకుపోయింది. అంతలోనే ప్రమాదం చోటుచేసుకుందని తెలిపింది.

## లాస్య నందిత మృతి బాధకరం

**మంద కృష్ణమాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు**

యువ ఎమ్మెల్యే రాజకీయాల్లో ఎదుగుతున్న సమయం లో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఎంఆర్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. సాయన్న రాజకీయ వారసురాలిగా ప్రజల్లో నిలిచి ఎన్నికల్లో గెలిచిన ఆమె కేవలం మూడు నెలల్లో నే ఇలా అసువులు బాయడం దళితులకు తీరని లోటన్నారు. తండ్రి సాయన్న మరణించి ఏడాది తర్వతా ఆమె చనిపోవడంతో కుటుంబం లో విషాదచాయలు అలుముకున్నాయి. వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతిని ప్రకటించారు..

## కారులో ఎంత మంది ప్రయాణం చేశారు?

ఉదయం ఐదు గంటలకు కారులో వెళ్లిన ఎమ్మెల్యే లాస్య నందిత కారు ప్రమాదానికి కారణాలు ఏమిటీ? అన్న ప్రశ్న అందరిలో మెదులుతోంది. సెక్యూరిటీ ని వదిలి ఒంటరిగా వెళ్లాల్సిన అవసరం ఏముంది? కారులో ఇద్దరు ఉన్నారా ? లేక ముగ్గురు ఉన్నారా? అన్నది కూడా ప్రశార్ధకంగా మారింది. కారులో మొత్తం ముగ్గురు వ్యక్తులు ఉన్నట్లు సమాచారం కానీ ప్రమాదం జరిగే సమయానికి వెహికల్‌లో ఇద్దరు ఉన్నారు. వారిలో లాస్య ఒకరు కాగా ఆకాశ్‌మరొకరు. మూడో వ్యక్తి ఎవరు? అన్నది ప్రశ్నార్ధంగా మారింది. లాస్య తన అక్క కూతురు ఒకరు తనతో పాటు వెహికల్‌లో ప్రయాణం చేసింది. కొద్ది దూరం ప్రయాణం చేసిన తర్వాత ఆ అమ్మాయి లాస్య కారులోంచి దిగి మరో కారులోకి చేరుకుంది. ఆ తర్వాత కొద్ది నిమిషాల్లోనే లాస్య కారు ప్రమాదానికి గురి కావడంతో ఆ చిన్నారి ప్రాణాలతో బయటపడింది.





# ఢిల్లీ పదవికి మల్లు రవి గుడ్‌బై..

**మొదటిపేజీ తరువాయి**

మీడియాతో మాట్లాడుతూ.. ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి పదవికి రాజీనామా చేసినట్లు ఆయన ప్రకటించారు. ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి పదవికి రాజీనామా చేసినట్లు మల్లు రవి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాజీనామా పత్రాన్ని ఇచ్చినట్లు వెల్లడించారు. ఆమోదిస్తారా? లేదా ? అనేది ఆయన నిర్ణయానికి వదిలేస్తానన్నారు. నాగర్ కర్నూల్ ఎంపీ టికెట్ ఇవ్వడానికి ఆ పదవి అడ్డంకిగా ఉంటుందని అభిప్రాయంతోనే రాజీనామా చేసినట్లు చెప్పుకొచ్చారు. నాగర్ కర్నూల్ ఎంపీ స్థానం కోసమే జడ్చర్ల అసెంబ్లీ టికెట్ వదులుకున్నట్లు తెలిపారు. ఏ సర్వేలు చేసినా నాగర్ కర్నూల్ ఎంపీగా తానే గెలుస్తానని చెబుతున్నాయని చెప్పారు. నాగర్ కర్నూల్ టికెట్ తనకు ఇయ్యని పక్షంలో టికెట్ ఎందుకు నిరాకరిస్తున్నారో ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఉదయపూర్ డిక్లరేషన్ ప్రకారం జోడు పదవులు ఉండవద్దు.. అందుకే తన పదవికి రాజీనామా చేశానన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మద్దతు తనకు సంపూర్ణంగా ఉందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయసాయిరెడ్డి ఎంపీగా.. ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా జోడు పదవులు నిర్వహిస్తున్నారని మల్లు రవి గుర్తుచేశారు. ఇటీవల కోస్గిలో జరిగిన కాంగ్రెస్ సభలో సీఎం రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. మహబూబ్‌నగర్ లోక్‌సభ ఎంపీ అభ్యర్థిగా వంశీచంద్‌రెడ్డి పేరు ప్రకటించారు. ఈ ప్రకటన తర్వాత తెలంగాణ కాంగ్రెస్‌లో అలజడి చెలరేగింది. తాజాగా నాగర్ కర్నూలు టికెట్ కోసం మల్లు రవి ఢిల్లీ పదవికి రాజీనామా చేశారు. మరీ హైకమాండ్ ఏ నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. ఖమ్మం.. తదితర నియోజకవర్గాల్లో మంత్రుల కుటుంబ సభ్యులు పోటీ పడుతున్నారు. ఖమ్మం నుంచి డిప్యూటీ సీఎం సతీమణి నందిని.. మంత్రి పొంగులేటి సుధాకర్‌రెడ్డి సోదరుడు పోటీ పడుతున్నారు. మిగతా నియోజకవర్గాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది.

# సాగర్‌లో నీటికుక్కల సందడి

**మొదటిపేజీ తరువాయి**

జాతుల్లో నీటి కుక్కలు కూడా ఒకటి. రెండేండ్ల కిందట ఒకసారి సాగర్ జలాల్లో నీటి కుక్కలను అటవీ శాఖ అధికారులు గుర్తించారు. అయితే ఆ తర్వాత కాలంలో రిజర్వాయర్ లో అవి కనిపించకుండా పోయాయి. తాజాగా సాగర్ జలాల్లో గతంలో కంటే ఎక్కువ సంఖ్యలోనే నీటి కుక్కలు జీవనం సాగిస్తున్నట్లు గుర్తించారు. నీటికుక్కలను చూసేందుకు ముంగిస లాంటి తల, సీల్ చేపను పోలిన మెడను కలిగి ఉంటాయి. ఇవి ఒకరకమైన క్షీరదాలు. దీనికి శాస్త్రీయ నామం అట్టర్. పెద్దగా అలికిడి లేని నీటి వనరులు ఉన్న ప్రాంతాల్లో ఇవి ఎక్కువగా సంచరిస్తుంటాయి. ఇవీ సరిసృపాలు.. ఇవి నీటిలో ఉండే చేపలను ఆహారంగా తీసుకుంటాయని జంతు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. నీటికుక్కలకు చెందిన 13 జాతులు, 7 ప్రజాతులు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించి ఉన్నాయి. అయితే, కొంతకాలంగా వీటి సంఖ్య వేగంగా తగ్గిపోతోందనీ జంతు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇటీవలే ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లా ఉప్పల పాడు పక్షుల కేంద్రంలో నీటికుక్కలను గుర్తించగా తాజాగా నాగార్జున సాగర్ ప్రాజెక్టులో నీటి కుక్కలు దర్శనమిచ్చాయి. అంతరించి పోతున్న అరుదైన జాతి కావటంతో వీటిని సంరక్షించాలని పర్యాటకులు, జంతు ప్రేమికులు కోరుతున్నారు.

# విశాఖ పర్యటనకు ప్రధాని మోదీ

- మార్చి 1న విశాఖకు వచ్చే అవకాశం
- ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తారు
- ఏయూ మైదానంలో భారీ బహిరంగ సభ



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ప్రధాని నరేంద్ర మోదీ మార్చి 1న విశాఖకు రానున్నట్లు తెలుస్తోంది. రూ.26 వేల కోట్ల ఖర్చుతో నవీకరించిన హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ రిఫైనరీతో పాటు మరికొన్ని ప్రాజెక్టులను ఆయన జాతికి అంకితం చేయనున్నారు. ఏయూ మైదానంలో నిర్వహించే భారీ బహిరంగ సభలో పాల్గొంటారు. ప్రధాని పర్యటన అధికారికంగా ఒకటి రెండు రోజుల్లో ఖరారయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన మైక్రోబయాలజీ ల్యాబ్‌ను ప్రధాని మోదీ ఈ నెల 26న 'వర్చువల్'గా ప్రారంభిస్తారు. గతంలో దీనికి ఉన్న ప్రాంతీయ ఫుడ్ ల్యాబొరేటరీ హోదాను కేంద్రం రూ.4.5 కోట్లతో రాష్ట్ర స్థాయికి పెంచింది. అత్యాధునిక పరికరాల కోసం రూ.14 కోట్లను కేటాయించి.. ఇప్పటికే రూ.8 కోట్లను మంజూరు చేసింది. పూర్తిస్థాయిలో పరికరాలు, యంత్రాలు సమకూరితే ఏడాదికి సుమారు 20 వేల ఆహారం, నీటి నమూనాలను పరీక్షించేందుకు వీలు ఏర్పడుతుంది. దీంతో పాటు ప్రభుత్వానికి అదనంగా ఆదాయమూ సమకూరుతుంది. మరోవైపు గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రాంగణంలో, తిరుపతిలోని టీటీడీ భవనంలోనూ రాష్ట్ర స్థాయి ల్యాబ్‌ల ఏర్పాటుకు రూ.18 కోట్ల చొప్పున విడుదల చేసేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.2.07 కోట్లతో తీసుకువచ్చిన నాలుగు ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ ల్యాబ్‌లను కూడా ప్రధాని ప్రారంభించనున్నారు.

# బాబు సిద్ధంగా లేడని ఆయన భార్య చెబుతోంది..!

- ఒంగోలులో ఇళ్ళ పట్టాల పంపిణీ కార్యక్రమం
- పట్టాలు పంపిణీ చేసిన సీఎం జగన్
- పేదలకు ఇళ్ల స్థలాలు కూడా ఇవ్వనివడం లేదు



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ప్రకాశం జిల్లా ఒంగోలులో ఇళ్ళ పట్టాల పంపిణీ కార్యక్రమంలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. వీళ్ళు చెప్పుకుంటున్న అమరావతి రాజధానిలో పేదలకు ఇళ్ల స్థలాలు కూడా ఇవ్వనివ్వలేదు.. అక్కడ ఇళ్ళ స్థలాలు ఇస్తే కులాల మధ్య సమతుల్యత లోపిస్తుందని కేసులు వేయించారు.. జంకు, బొంకు లేకుండా మాట్లాడుతున్న చంద్రబాబు.. గవర్నమెంట్ స్కూల్స్ లో ఇంగ్లీష్ కూడా వద్దని ఆయన వాదించారు అని సీఎం ఆరోపించారు. బాబు పాపిష్టి జీవితం గడుపుతున్నారు.. అలాగే, ఎస్సీ, ఎస్టీ కులాల్లో ఎవరైనా పుడతారా అని చంద్రబాబు గతంలో మాట్లాడారు అనే విషయాన్ని గుర్తు చేశారు. అలాగే, బీసీల తోకలు కత్తిరిస్తానన్నారు.. రైతులకు రుణమాఫీ చేస్తానని మోసం చేసిన బాబు.. పొదుపు సంఘాలను మోసం చేసిన బాబుకు మహిళల ఉసురు తగులుతుంది అని సీఎం జగన్ విమర్శించారు. రంగు రంగుల మ్యానిఫెస్టోలో 650 వాగ్దానాలు పెట్టారు అని సీఎం జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. ప్రతీ ఇంటికి కేజీ బంగారం, బెంజీ కారు ఇస్తానని కూడా చెప్పగలిగే వ్యక్తి చంద్రబాబు.. ఇన్ని దారుణాలు చేస్తున్నా కొన్ని పత్రికల్లో అబద్ధపు కథనాలు, డిబేట్లు చేస్తున్నారు.. 14 ఏళ్లు సీఎంగా పని చేసిన ఈ పెద్ద మనిషి నీ పేరు చెబితే గుర్తుకొచ్చే స్కీం ఏదైనా ఉందా అని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి వ్యక్తులతో రాజకీయాలు భ్రష్టు పడుతున్నాయన్నారు. నేను ఏమైనా అడిగితే నన్ను సవాల్ చేస్తావా అంటాడు కానీ.. తాను చేసిన మంచిని మాత్రం చెప్పడం లేదన్నారు. ఆయన ఏం చేయలేదు కాబట్టి ఏమీ చెప్పలేడు.. మనం సిద్ధం అంటుంటే చంద్రబాబు భార్య మా ఆయన సిద్ధంగా లేడు అంటుంది అని జగన్ అన్నారు. ఏకంగా కుప్పంలో చంద్రబాబు బాయ్ బాయ్ అంటున్నారు అని సీఎం జగన్ తెలిపారు. ఆయనను ఏ నాడూ ఏపీకి రానివారు.. లేనివారు మాత్రమే సమర్థిస్తున్నారు.. నాన్ రెసిడెంట్ ఆంధ్రా వాళ్ళు మాత్రమే సమర్థిస్తున్నారు.. చంద్రబాబుకు ఉన్నట్లు నాకు దత్తపుత్రుడి మద్దతు లేదన్నారు. మే ఇంట్లో మంచి జరిగితే మీ బిడ్డకు మద్దతు ఇవ్వండి అని మాత్రమే అడుగున్నామని ఆయన కోరారు. నేను పైన దేవుడ్ని, క్రింద మిమ్మల్ని నమ్ముకున్నాను.. మీ ఇంట్లో జరిగిన మంచిని మాత్రమే కొలమానంగా తీసుకోండి.. ఎందుకంటే నేను మిమ్మల్ని మాత్రమే నమ్ముకున్నా.. ఏ దళారిని కూడా నమ్ముకొలేదు అని సీఎం జగన్ వెల్లడించారు.

# ఈనెల 27న ఛలో విజయవాడ

- ఆందోళన బాటపట్టిన ఏపీ జేఏసీ
- బీఆర్టీఎస్ రోడ్డులో పెద్ద ఎత్తున ఆందోళన
- 13 ఉద్యోగ సంఘాలతో మంత్రివర్గ ఉపసంఘం సమావేశం



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** రాష్ట్రం ఉద్యోగులు మళ్లీ ఆందోళన బాట పట్టారు. అయితే ఈసారి అన్ని సంఘాలు కాకుండా కేవలం ఏపీ జేఏసీ మాత్రమే ఆందోళనలో పాల్గొంటుంది. ఏపీ జేఏసీలో ఉన్న సంఘాల్లోని ఉద్యోగులు కొంతకాలంగా వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్నారు. తమ డిమాండ్లు పరిష్కరించాలంటూ ప్రభుత్వాన్ని కోరుతున్నారు. దీంట్లో భాగంగా ఈనెల 27న పెద్ద ఎత్తున ఛలో విజయవాడ కార్యక్రమం నిర్వహించాలని ఏపీ జేఏసీ నేతలు నిర్ణయించారు. దీనికి సంబంధించి ఏర్పాట్లు కూడా చేస్తున్నారు. విజయవాడ బీఆర్టీఎస్ రోడ్డులో పెద్ద ఎత్తున ఆందోళన ద్వారా సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని నిర్ణయించారు. అయితే ఉద్యోగుల ఆందోళనతో మంత్రివర్గ ఉపసంఘం వారితో చర్చలు జరిపింది. ఒక్క ఏపీ జేఏసీనే కాకుండా జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో ఉన్న 13 సంఘాలను చర్చలకు పిలిచింది ప్రభుత్వం. సుమారు 3 గంటల పాటు ఉద్యోగ సంఘాల నేతలతో ప్రభుత్వం చర్చలు జరిపింది. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ లోని 13 ఉద్యోగ సంఘాలతో మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. ఉద్యోగుల సమస్యలు, వారి డిమాండ్లపై సీఎస్ జవహర్ రెడ్డితో పాటు మంత్రి బొత్స, సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి చర్చలు జరిపారు.



# గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో మరణ మృదంగం

- జిల్లాలో ఎక్కడో ఒకచోట పోతున్న విద్యార్థుల ప్రాణాలు
- నిర్లక్ష్యంగా అధికారులు
- వారంలో ముగ్గురు మృతి


**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** పార్వతీపురం మన్యం జిల్లా గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో మరణ మృదంగం కొనసాగుతూనే ఉంది. జిల్లాలో ఎక్కడో ఒకచోట విద్యార్థులు అనారోగ్యానికి గురై పిట్టల్లా రాలుతున్నారు. ఏ స్కూల్లో ఎప్పుడు ఎవరికి ఏమవుతుందో తెలియక భయంతో బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు తల్లిదండ్రులు. జిల్లాలోని ఆశ్రమ పాఠశాల్లో వరుసగా కొనసాగుతున్న విద్యార్థుల మరణాలతో అటు తల్లిదండ్రులు, ఇటు విద్యార్థులు బెంబేలెత్తిపోతున్నారు. ప్రభుత్వం అన్ని వసతులు కల్పించినా అధికారుల నిర్లక్ష్యం మాత్రం విద్యార్థుల పాలిట శాపంగా మారిందని మండిపడుతున్నారు తల్లిదండ్రులు. మన్యం జిల్లాలోని ఆశ్రమ పాఠశాల వసతి గృహాల్లో గిరిజన విద్యార్థులు అనారోగ్యంతో గడిచిన వారం రోజుల్లో ముగ్గురు చనిపోగా మరికొందరు అస్వస్థతతో చికిత్స పొందుతున్నారు. పేద, నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తూ వసతి గృహాల్లో ఉంటున్నారు. కేవలం గిరిజన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన గిరిజన పాఠశాలలు, హాస్టల్స్ లో ప్రభుత్వం అన్నిరకాల వసతులు కల్పించినా అధికారుల నిర్లక్ష్యం మాత్రం విద్యార్థులకు శరాఘాతంగా మారింది. విద్యార్థులకు బలమైన పౌష్టికాహారం కానీ, అనారోగ్య సమస్యలు తలెత్తితే సమయానుకూలంగా ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించడం కానీ చేయకపోవడమే విద్యార్థుల మృతికి కారణంగా తెలుస్తోంది. ఈ క్రమంలోనే గడిచిన వారం రోజుల్లో ముగ్గురు విద్యార్థులు అనారోగ్యంతో మృత్యువాత పడ్డారు. మక్కువ మండలం ఎర్రసామంతవలస ఆశ్రమ పాఠశాలలో చోడిపల్లి అశోక్ అనే విద్యార్థి అనారోగ్యంతో మృతి చెందగా, ఆ మరుసటి రోజే పాచిపెంట మండలం సరాయివలస గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో తొమ్మిదవ తరగతి అనిత అనే బాలిక మృతి చెందింది. ఈ రెండు ఘటనలు మరువక ముందే గుమ్మలక్ష్మీపురం మండలం భద్రగిరి గురుకుల బాలికల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న శృతి అనే గిరిజన బాలిక అనారోగ్యంతో విశాఖపట్నం కేజీహెచ్ లో చికిత్స పొందుతూ మృతి చెందింది. చనిపోయిన ముగ్గురు విద్యార్థులు అనారోగ్యానికి గురైనా హాస్టల్ సిబ్బంది వెంటనే స్పందించి చికిత్స అందించకపోవడమే మృతికి కారణమని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు తల్లిదండ్రులు.



# టీడీపీ, జనసేన తొలి జాబితా విడుదలకు రంగం సిద్ధం..!

- 24న తొలి జాబితా విడుదలయ్యే ఛాన్స్
- టీడీపీ నుంచి 50, జనసేన నుంచి 15 పేర్లు ప్రకటన
- చంద్రబాబు ఇంట్లో సమావేశం

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ఏపీలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటంతో తెలుగుదేశం జనసేన కూటమి పలు కసరత్తులు చేస్తోంది. రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఈ రెండు పార్టీలు పావులు కదుపుతున్నాయి. అధికార వైసీపీని ఢీకొట్టేందుకు టీడీపీ జనసేన కూటమి పలు ప్రణాళికలను రచిస్తోంది. ఇందులో భాగంగా టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ ఉమ్మడిగా తొలి జాబితాను విడుదల చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే టీడీపీ జనసేన పొత్తులపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఒక క్లారిటీ ఇచ్చారు. తొలి జాబితాలో టీడీపీ నుంచి ఒక 50 పేర్లను.. జనసేన నుంచి 15 పేర్లు ప్రకటించే అవకాశం ఉంది. శనివారం ఉదయం తెలుగుదేశం కార్యాలయానికి రావాలని పార్టీ సీనియర్ నేతలకు చంద్రబాబు సూచించారు. ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, మాజీమంత్రి యనమల రామకృష్ణుడు వంటి సీనియర్ నేతలను ఉదయం చంద్రబాబు నివాసానికి రావాలని అన్నారు. వారితో చంద్రబాబు తొలుత మంతనాలు జరపనున్నారు. ఆ తర్వాత జాబితా ప్రకటించే అవకాశం ఉంది. వైసీపీ అభ్యర్థుల జాబితాల ప్రకటనలతో టీడీపీ, జనసేన నేతలపై ఒత్తిడి పెరుగుతోంది. అయితే బీజేపీ పొత్తుపై ఇంకా క్లారిటీ రాలేదు. ఢిల్లీ నుంచి పిలుపు వస్తుందంటూ ప్రచారం జరుగుతోంది. ఈ లోపు కొంతమంది అభ్యర్థులను ప్రకటించాలని ఇరుపక్షాలు భావిస్తున్నాయి. శనివారం ఉదయానికి తొలి జాబితాపై క్లారిటీ వచ్చే అవకాశాలు ఉన్నాయి.



# కడప జైలు నుంచి దస్తగిరి విడుదల

- వివేకా హత్య కేసులో అప్రూవర్ గా ఉన్న దస్తగిరి
- గతేడాది దస్తగిరిపై అట్రాసిటీ, దాడి కేసులు
- 4 నెలలుగా కడప జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న దస్తగిరి
- ఇటీవల రెండు కేసుల్లోనూ బెయిల్

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** గత అసెంబ్లీ ఎన్నికల్లో వివేకానందరెడ్డి హత్యను అడ్డం పెట్టుకొని సానుభూతితో జగన్ ఎన్నికల్లో గెలుపొందారని.. ఇప్పుడు మళ్లీ అదే కుట్రతో ఎన్నికల్లో గెలవాలని ప్రయత్నిస్తున్నారని వివేకా కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి ఆరోపించారు. నాలుగు నెలలుగా కడప జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న దస్తగిరి.. శుక్రవారం సాయంత్రం బెయిల్‌పై విడుదలయ్యారు. యర్రగుంట్ల, వేముల పోలీసులు పెట్టిన అట్రాసిటీ, దాడి కేసుల్లో బెయిలు మంజూరు కావడంతో బయటికొచ్చారు. కడప జైలు అతిథి గృహంలో సీబీఐ అధికారులకు సమాచారం ఇచ్చి పోలీసు బందోబస్తు మధ్య పులివెందులకు వెళ్లారు. రాజీకి రావాలని అభ్యర్థించారు. వివేకా కేసులో అప్రూవర్‌గా ఉన్నాననే ఉద్దేశంతోనే.. వైకాపా పెద్దలు కుట్ర పన్ని కేసుల్లో ఇరికించి జైలుకు పంపించారని దస్తగిరి వెల్లడించారు. జైల్లో ఉన్న సమయంలోనే వివేకా కేసులో నిందితుడు దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి కుమారుడు చైతన్యరెడ్డి తనను కలిశారన్నారు. డబ్బు ఆశచూపి రాజీకి రావాలని అభ్యర్థించారని పేర్కొన్నారు. సీబీఐ ఎస్పీ రామ్‌సింగ్‌కు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పాలని ప్రలోభపెట్టారన్న దస్తగిరి.. అప్రూవర్ నుంచి వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తేల్చిచెప్పినట్టు వెల్లడించారు. పులివెందులలో ఎంపీ అవినాష్‌రెడ్డి ఇంటి వద్దనే తాను నివాసం ఉంటున్నానని, ఎవరికీ భయపడే ప్రసక్తే లేదన్నారు. వివేకా విషయంలో తప్పు చేసి ప్రాయశ్చిత్తంతో అప్రూవర్‌గా మారానని, మరోసారి తప్పు చేయదల్చుకోలేదన్నారు. చావడానికైనా సిద్ధమే కానీ, జగన్, అవినాష్‌కు తలొగ్గనని స్పష్టం చేశారు.

# ఫేస్‌బుక్‌లో మాపై వేధింపులు

- కడప ఎస్పీని కలిసిన వైఎస్ సునీత, రాజశేఖర్ రెడ్డి
- సోషల్ మీడియా కేసు అంశంపై ఇద్దరు చర్చించారు
- అసలు వ్యక్తులపై కేసులు నమోదు చేయలేదన్నారు



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుకు సంబంధించి ఆయన కుమార్తె సునీతారెడ్డి, అల్లుడు రాజశేఖర్ రెడ్డిలు కడప ఎస్పీ సిద్ధార్థ కౌశల్‌ను కలిశారు. వివేకా హత్య కేసులో తమకు ఎదురవుతున్న ఇబ్బందులతో పాటు.. తమపై పెట్టిన కేసుల వివరాలపై ఎస్పీతో సునీత, రాజశేఖర్ రెడ్డి చర్చించారు. వివేకా పీఏ కృష్ణారెడ్డి తమపై అనవసరంగా పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేయించారని ఎస్పీకి సునీత తెలిపారు. కొందరు వ్యక్తుల ప్రోద్బలంతోనే వివేకా పీఏ కృష్ణారెడ్డి పులివెందుల కోర్టులో ప్రైవేట్ ఫిర్యాదు దాఖలు చేసి, కేసులు పెట్టారని వివరించారు. పులివెందులకు చెందిన వైఎస్సార్‌సీపీ నేత వర్రా రవీందర్ రెడ్డి సోషల్ మీడియాలో తమపై అసభ్యంగా పోస్టులు పెట్టిన అంశాన్ని సునీత ఎస్పీకు ఫిర్యాదు చేశారు. ఫేస్‌బుక్‌లో వేధింపుల కేసులో అసలు వ్యక్తులపై కాకుండా ఇతరులపై కేసు నమోదు చేశారని సునీత ఆరోపించారరు. ఈ విషయమై హైదరాబాద్‌లో నమోదైన కేసు ద్వారానైనా వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. వివేకా కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరిని అక్రమంగా ఇతర కేసుల్లో ఇరికించారని, బెయిల్ మంజూరైనప్పటికీ బయటకు రాకుండా వేధిస్తున్నారని ప్రస్తావించారు. తన తండ్రి మరణానికి కారణమైనవారిని పట్టుకునేందుకు న్యాయపోరాటం చేస్తున్నామని, అందుకే తమను అన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టే ప్రయత్నిస్తున్నారని సునీత చెప్పారు. ఎస్పీ కొత్తగా బాధ్యతలు స్వీకరించినందున వాస్తవాలు ఆయనకు వివరించడానికి వచ్చామని వైఎస్ సునీత, నర్రెడ్డి రాజశేఖర్ రెడ్డి దంపతులు తెలిపారు. మరోవైపు వివేకానందరెడ్డి హత్య కేసులో అప్రూవర్ దస్తగిరి భార్య షబానా సంచలన ఆరోపణలు చేశారు. ఓ అమ్మాయిని కిడ్నాప్ చేయడం, మరొకరిపై దాడి చేసిన కేసులకు సంబంధించి దస్తగిరి ప్రస్తుతం కడప సెంట్రల్ ఉన్నారు. ఆ కేసుల్లో బెయిల్ మంజూరైనా ఆయనను విడుదల చేయలేదు. దస్తగిరిని ఆయన భార్య షబానా ములాఖత్‌లో కలిశారు. బయటకు వచ్చిన తర్వాత ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి, అవినాష్‌రెడ్డిల రాజ్యాంగం నడుస్తోందన్నారు. ఈ కేసులో పోలీసులు తొలుత ఎఫ్ఐఆర్‌లో తన భర్తను ఏ3గా చేర్చారని.. బెయిల్ వచ్చిన క్రమంలో ఏ1గా మార్చారన్నార. ఆయన బయటకు వస్తే సమస్యలు వస్తాయనే ఉద్దేశంతో విడుదల కాకుండా చేస్తున్నారన్నారు. సీబీఐ ఎస్పీ రాంసింగ్‌కు వ్యతిరేకంగా తప్పుడు సాక్ష్యం చెప్పాలని వైఎస్సార్‌సీపీ నేతలు బెదిరిస్తుండటంతో ఆయన భయపడుతున్నారన్నారు. తన భర్తను జమ్మలమడుగు శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి, ఎర్రగుంట్ల సీఐ, అప్పటి జమ్మలమడుగు డీఎస్పీలు కుట్రపన్ని జైలుకు పంపించారని ఆరోపించారు.

# ముచ్చటగా మూడు పార్టీల మధ్య పొత్తు

- కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం మధ్య పొత్తు
- షర్మిలతో సీపీఐ, సీపీఎం నేతల చర్చ
- ఈ నెల 26న ఖర్గే సభకు ఆహ్వానం



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** రాష్ట్రంలో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం పార్టీల మధ్య పొత్తు కుదిరింది. విజయవాడ ఆంధ్రరత్న భవన్ లో APCC చీఫ్ వైఎస్ షర్మిలతో సీపీఎం నేతలు గఫూర్, వెంకటేశ్వర రావు, శ్రీనివాస్ రావు.. సీపీఐ నుంచి రామకృష్ణ, నాగేశ్వర రావు, ఆకినేని వనజ, జల్లి విల్సన్ హాజరయ్యారు. ఈ మేరకు వైఎస్ షర్మిల అధికారికంగా ప్రకటించారు. ఈ నెల 26న అనంతపురంలో జరిగే ఖర్గే సభకు కమ్యూనిస్టు పార్టీలను షర్మిల ఆహ్వానించారు. కలిసి పోరాడకుంటే అధికార పార్టీని గద్దె దింతచం అసాధ్యమన్నారు షర్మిల.పొత్తులపై తమ మధ్య చర్చ జరిగిందని.. ముందు ప్రజా సమస్యపై కలిసి వెళతామని తెలిపారు. బీజేపీకి వైఎస్సార్‌సీపీ, టీడీపీలు బీటీమ్‌లుగా ఉన్నాయని ఆరోపించారు. వీరి అరాచకాలను అడ్డుకునేందుకు సీపీఎం, సీపీఐతో కలిసి కాంగ్రెస్ పని చేస్తుందన్నారు. ప్రజా సమస్యలపై కలిసికట్టుగా పని చేస్తామన్నారు. బీజేపీ, వైఎస్సార్‌సీపీలను దెబ్బ కొట్టేలా పని చేస్తామన్నారు. రామభక్తులమని చెప్పుకునే బీజేపీ నేతలు ఏపీకి పుణ్యక్షేత్రం తిరుపతి సాక్షిగా ఇచ్చిన ప్రత్యేక హోదా సహా ఇతర హామీలను తుంగలో తొక్కారన్నారు. ఈ అతిపెద్ద అవినీతి పార్టీలను తరిమి కొట్టాలంటే తాము కలిసి నడవాలని చెప్పుకొచ్చారు. ఏపీకి ఇంత అన్యాయం చేసిన బీజేపీ, టీడీపీ, వైఎస్సార్‌సీపీలను ఓడించాలన్నారు. ఏపీకి కాంగ్రెస్ వల్లే న్యాయం జరుగుతుందని, ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. గత పదేళ్లుగా ఏపీ అభివృద్ధి చెందలేదు అనేది వాస్తవమని.. కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీలే కారణమన్నారు. కేంద్ర బీజేపీ విభజన హామీలను అమలు చేయలేదన్నారు. హోదా ఐదేళ్లు కాదు పదేళ్లు కావాలని నాడు చెప్పారని గుర్తుచేశారు.

# విశాఖ తీరంలో పాకిస్తాన్ సబ్ మెరైన్..!

- 1971 డిసెంబర్ 4న మునిగిపోయింది
- ఘాజీ సబ్‌మెరైన్‌లో మొత్తం 93మంది
- 100 మీటర్ల లోతులో బయటపడింది



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** విశాఖ సముద్ర తీరంలో 1971లో మునిగిపోయిన పాకిస్తాన్ సబ్‌మెరైన్ శిథిలాలు లభ్యమయ్యాయి. ఇండియన్ నేవీ కొత్తగా కొనుగోలు చేసిన డీప్ సబ్‌మెర్జెన్స్ రెస్క్యూ వెహికల్ (DSRV) ఇటీవలే భారతదేశంపాకిస్తాన్ యుద్ధ సమయంలో 1971 డిసెంబర్ 4న మునిగిపోయిన పాకిస్తాన్ జలాంతర్గామి PNS ఘాజీ శిథిలాలను గుర్తించింది. దీనిని తీరానికి 2 నుంచి 2.5 కి.మీ దూరంలో 100 మీటర్ల లోతులో బయటపడింది. టెన్చ్‌క్లాస్ సబ్‌మెరైన్, అంతకుముందు US నేవీలో USS డయాబ్లోగా పనిచేసింది. నేవీకి ఉన్న సంప్రదాయం ప్రకారం.. గౌరవంతో ఆ శిథిలాలను టచ్ కూడా చేయరు. ఈ పీఎన్ఎస్ ఘాజీ సబ్‌మెరైన్‌లో మొత్తం 93మంది ఉంటే.. వారిలో 11మంది ఆఫీసర్లు, 82మంది సెయిలర్లు (నావికులు) ఉన్నారు. అయితే హోరా హోరీగా సాగిన ఈ యుద్ధం 1972లో బంగ్లాదేశ్ ఆవిర్భావంతో ముగిసింది. భారతదేశ తూర్పు సముద్రతీరాన్ని తవ్వడానికి, అలాగే భారత్ బ్రిటిష్ మెజెస్టిక్‌క్లాస్ ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ ఐఎన్ఎస్ విక్రాంత్‌ను గుర్తించడానికి నీడగా ముంచడానికి పాకిస్తాన్ అమెరికా నిర్మిత PNS ఘాజీని పంపింది. ఘాజీ సబ్‌మెరైన్ 1971 నవంబర్ 14న కరాచీ నుంచి బయల్దేరి.. 4,800 దూరంలో ఉన్న విశాఖ సముద్ర తీరానికి చేరుకుంది. భారత్ కూడా ఘాజీని గుర్తించేందుకు ఐఎన్ఎస్ రాజ్‌పుట్‌ను పంపింది.. ఇది ఘాజీని ట్రాక్ చేసి మునిగిపోయేలా చేసింది. ఘాజీ విషయంలో పాకిస్థాన్ వాదన మాత్రం మరోలా ఉంది.. ప్రమాదవశాత్తూ జరిగిన పేలుళ్ల వల్లే ఘాజీ మునిగిపోయిందని భిన్నమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. విశాఖ సమీపంలో బంగాళాఖాతంలో నేలపై ఉన్న జలాంతర్గామి PNS ఘాజీ మాత్రమే కాదు.. ఇంపీరియల్ జపనీస్ నేవీ (RO110)కి చెందిన ఒక జపనీస్ సబ్‌మెరైన్ రెండవ ప్రపంచ యుద్ధం (ఫిబ్రవరి 12, 1944) సమయంలో విశాఖలోని రాంబిల్లి ప్రాంతం తీరంలో మునిగిపోయింది. ఈ రెండు సబ్‌మెరైన్‌లు విశాఖ తీరానికి సమీపంలో సముద్రంలో మునిగి ఉన్నట్లు నేవీ అధికారులు చెబుతున్నారు. అయినా 'జపనీస్ సబ్‌మెరైన్‌ను నేవీ కనీసం టచ్ చేయలేదు.. ఎందుకంటే అది ధైర్యవంతులు చివరిగా విశ్రాంతి తీసుకుంటున్న స్థలమని నేవీ సిబ్బంది గట్టిగా నమ్మింది.. వారు అక్కడే ప్రశాంతంగా విశ్రాంతి తీసుకోవాలని' అని ఓ నేవీ అధికారి చెబుతున్నారు.



## పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా దుర్గ

**మేడిపల్లి, విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఒక ప్రతి కార్యకర్త కృషి చేయాలని టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు.శుక్రవారం పీర్జాదిగూడ కార్పొరేషన్ కు చెందిన ఎన్ కే దుర్గా ను పీర్జాదిగూడ కార్పొరేషన్ కార్యనిర్వాహక అధ్యక్షురాలిగా నియమిస్తూ కార్పొరేషన్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి అధ్వర్యంలో నియామకపు పత్రాన్ని అందచేశారు.ఈ సందర్భంగా వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నాగ కనక దుర్గ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.పీర్జాదిగూడ కార్పొరేషన్ లొ కాంగ్రెస్ పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దడంలో అందరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ జిల్లా చైర్మన్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బద్రు శ్రీలత నాయక్,అలుగువెళ్ళ సుదర్శన్ రెడ్డి, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.





# మహిళా గొంతుకనవుతా

- పార్లమెంట్ కి వెళ్లే అవకాశం ఇవ్వండి
- జీవితాంతం ప్రజా సేవకె అంకితం
- జడ్పీ చైర్ పర్సన్, చేవెళ్ల పార్లమెంటరీ కాంగ్రెస్ నేత పట్నం సునీతారెడ్డి
- శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ లో చేరిన 500 మంది బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలు
- సునితమ్మ కోసం ఐటీ ఉద్యోగానికి రాజీనామా చేసి కాంగ్రెస్ కండువా కప్పకున్న కోట్ల దీప్తిరెడ్డి
- కాంగ్రెస్ లో చేరిన మహిళలు

**శేరిలింగంపల్లి,విశాలభారతి,:** మీరు అవకాశం కల్పిస్తే పార్లమెంట్ లో మహిళా గొంతుక నవుతా" అని వికారాబాద్ జడ్పి చైర్ పర్సన్, చేవెళ్ల పార్లమెంటరీ కాంగ్రెస్ నేత పట్నం సునీతామహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ, కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్, కార్పొరేటర్ పూజిత గౌడ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సునీతారెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా నల్లగండ్ల, హైదర్ నగర్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిన కార్యకర్తలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని బీఆర్ఎస్,బిజెపి పార్టీ నుంచి సుమారు 500 మందికి పైగా కార్యకర్తలు, నాయకులు సునీతారెడ్డి సమక్షంలో కాంగ్రెసులో చేరారు. ప్రజల ఆశీర్వాదం ఈసారి బలంగా ఉందని, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీ సాధిస్తుందని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సిటీకి అనుకోని ఉన్న శేరిలింగంపల్లి అభివృద్ధి కి నోచుకోలేదని విమర్శించారు. తాము సెట్లర్లకు, పేదలకు, మైనార్టీలకు, బడుగు బలహీన వర్గాలకు, ఐటీ ఉద్యోగులకు అండగా ఉంటామని అన్నారు. అంతకు ముందు కాంగ్రెస్ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహించిన శేరిలింగంపల్లి లో మెజార్టీ సాధించి ఎంపీని కానుకగా ఇస్తామని అన్నారు. ఇక్కడ బీఆర్ఎస్, బీజేపీలు పోటీకి ముందే చతికిల పడిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని, ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఎంపీ గెలుస్తే మరింత అభివృద్ధి చేసుకొనే అవకాశం ఉందని అందుకు కార్యకర్తలు సిపాయిల్లా పనిచేలాని కోరారు. మొదటిసారి శేరిలింగంపల్లి కి వచ్చిన సునీతారెడ్డి కి జగదీశ్వర్ గౌడ్ దంపతులు, కాంగ్రెస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు.

**సునితమ్మ కోసం ఐటీ ఉద్యోగానికి కోట్ల దీప్తి రెడ్డి రాజీనామా**

హాఫీజ్ పెట్ డివిజన్ శాంతి నగర్ లో నివాసముంటున్న ఐటీ ఉద్యోగిని కోట్ల దీప్తి రెడ్డి తన ఉద్యోగానికి రాజీనామా చేసి సునితమ్మ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఆమె భర్త కోట్ల రజీత్ భార్గావ్ రెడ్డి సైతం కాంగ్రెసులో చేరారు. సునితమ్మ మీద ఉన్న అభిమానం మేరకు , ఆమెకు తనవంతు మద్దతు తెలపడానికి సుమారు 50 అంది మహిళలతో కలిసి కాంగ్రెసులో చేరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రంగాధముని చెరువు నాలాను పరిశీలించిన బండి రమేష్

**కూకట్ పల్లి, విశాలభారతి:** కూకట్ పల్లి నియోజకవర్గంలోని చేరువులు కబ్జాకు గురై అన్యాక్రాంత మవుతున్నాయని, గతపాలకుల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం వలన బఫర్ జోన్, ఎఫ్ టి ఎల్ లలో, నాలాలను కబ్జా కు గురయ్యాయని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ అన్నారు. శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజినగర్ డివిజన్ రంగాధముని చెరువు నాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగాధముని చెరువు నాలాను ఎన్ఫోర్స్మెంట్, జి హెచ్ ఎం సి అసిస్టెంట్ సిటీ ప్లానర్ సమక్షంలో పరిశీలించగా అక్కడి నాల యొక్క ప్రవాహాన్ని మల్లించి కొంతమంది బడా వ్యక్తులు, ఏమమీ స్వాన్ లేక్ బిల్డర్స్ నాలపై శాశ్వత కట్టడాలను నిర్మించి కబ్జా చేసారని, వర్షాకాలం వచ్చినప్పుడు వరదలు రావడంతో ఇండ్లలోకి వరదనీరుచేరి ప్రజలు అష్టకష్టాలు పడుతారని, ఆ సమయంలో ప్రజలు ప్రభుత్వాన్ని నిందిస్తారని, కాబట్టి నాలాలను, చెరువుల కబ్జాలను ఉపేక్షించేదిలేదని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, ఎ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బి బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుట్, శేరి సతీష్ రెడ్డి, కే దినేష్ కుమార్, సాదు ప్రతాప్ రెడ్డి, రఘు, సునీల్ యాదవ్, మేకల రమేష్, కుక్కల రమేష్, చూను పాష, నయీమ్, అల్లావుద్దీన్, ఖాజా, అమీర్, మోసిన్, జీషన్, ఇరఫన్,మొహమ్మద్ అక్బర్,మహిళా నాయకురాళ్లు, పుష్పా రెడ్డి, రేష్మ, కృష్ణవేణి, జ్యోతి, కల్పనా, తదితరులు పాల్గొన్నారు



## చిన్న ధర్మారం గ్రామాన్ని సందర్శించిన అధికారులు

**మంచిర్యాల, విశాల భారతి:** గతంలో కాసిపేట మండల సమస్యల విషయంలో గడ్డం వినోద్ కాసిపేట మండల ఎమ్మార్వో, కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్, జిఎంని కలిసి పలు సమస్యల పై సొల్యూషన్ ఇవ్వాలని కోరారు. దీంతో సింగరేణి అధికారులు ఏజెంట్ , పర్సనల్ డిపార్ట్మెంట్ వారు కాసిపేట గని మేనేజర్, సివిల్ డిపార్ట్మెంట్ వారు చిన్న ధర్మారం గ్రామ పంచాయతీని సందర్శించి వాటర్ సమస్య, సీసీ రోడ్లు, డ్రైనేజీ కి సంబంధించిన సమస్యలను ఎమ్మార్వో, మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ స్థానిక ప్రజలు అధికారులకు వివరించారు. వీలైనంత త్వరగా ఈ పనులన్నీ పూర్తి చేస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో మూర్తుజామైదాం రమేష్, జనరల్ సెక్రటరీగోలేటి స్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షులు, షారుక్, శ్రవణ్ సురేష్ సెక్రటరీ స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## లాస్యనందిత అకాల మరణం తీవ్ర బాధాకరం

- ఎమ్మెల్యే గడ్డం వినోద్

**మంచిర్యాల, విశాల భారతి:** బంగారు భవిష్యత్ ఉన్న ఆ కుటుంబంలోని బిడ్డ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం మానసికంగా తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది అని బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## కూకట్ పల్లి ఏ బ్లాక్ ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ గా చింతల ప్రకాష్

**కూకట్ పల్లి, విశాలభారతి:** కూకట్ పల్లి నియోజకవర్గం ఏ బ్లాక్ ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ గా చింతల ప్రకాష్ ను నియమిస్తూ మేడ్చల్, మల్కాజ్గిరి జిల్లా చైర్మన్ పత్తి కుమార్ నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా గురువారం చింతల ప్రకాష్ స్పందిస్తూ తనపై నమ్మకముంచి అప్పగించిన బాధ్యతలకు బాధ్యుడనై తనకు అప్పగించిన బాధ్యత వహించి కృషి చేస్తానని, నియామక పత్రానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు చింతల ప్రకాష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ మధుమోహన్ మరియు జిల్లా ఎస్సీ సెల్ సెక్రెటరీ ఎరుపుల ముకేందర్ అలాగే నూతనంగా నియమించిన కూకట్పల్లి ఎస్సీ సెల్ ఏ బ్లాక్ వైస్ చైర్మన్ జల్లా శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.





## బాధితులకు ఎల్ ఓసి మంజూరు

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం కారేపల్లి గ్రామానికి చెందిన భూక్యా మాంగ్య, దేవక్కపేట్ గ్రామానికి చెందిన యం.శ్రీకాంత్ వీరిద్దరూ అనారోగ్యం కారణంగా హైదరాబాద్ లోని నిమ్స్ దవాఖానాలో చికిత్స పొందుతున్నారు. వారిది పేద కుటుంబం కావడంతో చికిత్స కోసం ఎక్కువ మొత్తంలో ఖర్చు అవుతుండడంతో సహాయం కోసం బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ని సంప్రదించారు. వేంటనే ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మాంగ్య కు రూ.2 లక్షల 50వేలు, శ్రీకాంత్ కు రూ.60వేల ఎల్ఓసి నీ మంజూరు చేయించి దాని కాపీని కుటుంబ సభ్యులు అందజేశారు. ఆపదలో సహాయం అందించిన ముత్యాల సునీల్ కుమార్ కి ఇరు కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపారు.



## బాధితునికి పరామర్శ

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం ముచ్కూర్ గ్రామం సాలింపూర్ కు చెందిన సంతోష్ సింగ్ ఠాకూర్ కొన్ని రోజుల క్రితం హార్వెస్టర్ రిపేర్ చేస్తుండగా ప్రమాదవశాత్తు అతని వెన్నుపూసకు తీవ్ర గాయాలు కావడంతో ఆయన చికిత్స పొందుతున్నారు. వారిది పేద కుటుంబం కావడంతో కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గం ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ అతని ఇంటికి వెళ్లి పరామర్శించారు. వారి దీనస్థితిని తెలుసుకొని ప్రకృతి వైద్యంలో ఫిజియోథెరపీ వైద్యానికి కావాల్సిన సదుపాన్ని అందజేస్తానని తెలిపారు. ఆయన పూర్తిగా కోలుకున్న తర్వాత ఉద్యోగం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




అసియ ఖండంలో అతిపెద్ద జాతరగా పిలువబడే సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా మాజీ మంత్రి మల్లారెడ్డి శుక్రవారం సమ్మక్క సారలమ్మ ను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఘటకేసర్ మాజీ జడ్పీటీసీ మంద సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

- జిల్లా డిపిఎం నూకల శ్రీనివాస్

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండల సమైక్య ఐకెపి ఆధ్వర్యంలో గ్రామస్థాయి వివోఏలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిజామాబాద్ జిల్లా డిపిఎం నూకల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళకు లక్ష ఆదాయం వచ్చేలాగ జీవనోపాధిలను గుర్తించి ఆర్థికంగా బ్యాంకు లోన్, స్త్రీ నిధి, గ్రామ సంఘం ద్వారా మహిళలకు లోన్ సమకూర్చాలని తెలిపారు. ఈ ఏడాదిలో నెలకు ప్రతి మహిళలకు పదివేలు ఆదాయం వచ్చేలా చూడాలని చెప్పారు. అలాగే ప్రతి గ్రామ సమాఖ్య కనీసం 80 యూనిట్ల జీవనోపాధిలను గుర్తించి వారిని ఆదాయ మార్గంలో నడిపేలా చూడాలని అన్నారు. గ్రామస్థాయిలో మహిళా సంఘ సభ్యులకు కిరాణా షాప్,చెప్పుల షాప్,బట్టల షాప్, గేదెలకు,టైలరింగ్ చేతి కుల వృత్తులకు గాని సంఘ సభ్యులందరికీ ఐకేపీ ద్వారా రుణాలు ఇప్పించి వారిని ఆర్థికంగా ఆదాయ అభివృద్ధిలో ఉండేటట్లు గ్రామస్థాయిలో వివోఏలు అందరూ కష్టపడి పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ఎపిఎం సరోజిని,భీమ్‌గల్ సీనియర్ సిసి పురస్తు నరేష్,సీసీలు గడాల రఘుపతి, గంగ సాయిలు,భాస్కర్ గంగాధర్, సుమలత,గంగ,లలిత,ముత్యం,గణేష్, మండల సమైక్య అధ్యక్షురాలు కావ్య, గ్రామ సంఘాల వివోఏలు పాల్గొన్నారు.



## సాహిత్యం పై అవగాహన పెంచుకోవాలి

- వారాల ఆనంద్

**భీమదేవరపల్లి, విశాల భారతి:** మండలంలోని ములకనూరు ప్రజా గ్రంధాలయాన్ని ప్రముఖ సాహిత్య వేత్త, రాష్ట్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత వారాల ఆనంద్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయముతో 30 సంవత్సరాలకు పైగా అనుభవం ఉందని పుస్తకాలు పిల్లలే తన జీవితమంతా ఉన్నారని ఎంతో టెక్నాలజీ పెరిగిన పుస్తకాలకు సాటి రావన్నారు. తను రచించిన సేకరించిన పుస్తకాలను ప్రజా గ్రంథాలయానికి అందించారు. సాహిత్య అభిమానులు వీటిని చదవాలని విద్యార్థులు కాంపిటేటివ్ తో పాటు సమాజం పట్ల అవగాహన, సాహిత్యం పట్ల అభిరుచి కలిగి ఉండాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి లైబ్రరీ ఉండడం ఇక్కడ చదువుకొని ఉద్యమాలకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం గ్రంథాలయ నిర్వహకులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, డా. ఎదులాపురం తిరుపతి, తాళ్ల వీరేశం, యూగేందర్ రావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్ చేతులమీదుగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా ఎల్ బి నగర్ నియోజకవర్గానికి చెందిన పులి నవీన్ గౌడ్ నియామక పత్రం అందుకున్నారు.ఈ కార్యక్రమంలో దాము మహేందర్ యాదవ్, అశోక్ గౌడ్, జంగయ్య గౌడ్ పాల్గొన్నారు.



ట్రాఫిక్ సమస్యలపై అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గాంధీ.

# ట్రాఫిక్ సమస్యలపై అధికారులతో సమీక్ష

- పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి, విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని వివేకానందనగర్, ఆల్విన్ కాలనీ డివిజన్ల పరిధిలోని పలు కాలనీల్లో నెలకొన్న ట్రాఫిక్ సమస్యలపై శుక్రవారం స్థానిక శాసనసభ్యులు ఆరికెపూడి గాంధీ.. కూకట్ పల్లి ట్రాఫిక్ సీఐ శ్రీనివాసులు, ట్రాఫిక్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వివేకానందనగర్ కాలనీ, సప్తగిరి కాలనీ, శుభోదయకాలనీ, నవోదయకాలనీ, భాష్యం స్కూల్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వద్ద ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికై చేపట్టవలసిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు రచించాలని, రద్దీ వలన ఉదయం, సాయంత్రం రహదారులు నిత్యం రద్దీగా మారి ప్రజలు తీవ్రఇబ్బందులు ఎదురుకుంటున్నారన్నారు. ట్రాఫిక్ సమస్య చాలా తీవ్రంగా ఉందని ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంజీవ రెడ్డి, కాలనీ వాసులు శర్మ, మల్లయ్య ,హర్ష ,రాజీ రెడ్డి, ప్రవీణ్, శివ శంకర్, మదన్, సత్యనారాయణ, అల్లురయ్య, స్వరూపనంద్, శ్యామ్ కుమార్, హేమ చందర్, వినోభా, ప్రభాకర్ పాల్గొన్నారు.





# బిజెపి తోనే సమగ్ర అభివృద్ధి

- బీజేపీ శాసన సభ పక్ష నేత ఏ.మహేశ్వర్ రెడ్డి
- సంక్షేమం అంటేనే నరేంద్ర మోడీ అభివృద్ధి అంటేనే బిజెపి సర్కార్
- చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** దేశ అభివృద్ధి,అణగారిన వర్గాల అభివృద్ధి మోదీ ప్రభుత్వంతోనే సాధ్యమని బిజెపి శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు.విజయ సంకల్పయాత్రలో భాగంగా శుక్రవారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని నానక్ రామ్ గూడ నుండి మియాపూర్ ఆల్విన్ కాలనీ చౌరస్తా వరకు జరిగిన రోడ్ షో అలాగే హఫీజ్ పేట్ డివిజన్ ఆల్విన్ కాలనీలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయనతో పాటు చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి,చేవెళ్ల పార్లమెంట్ ఇంఛార్జి మల్లారెడ్డి, ప్రబారి శ్రీనివాస్,అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్ర రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్, బిజెపి శ్రేణులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బిజెపి దేశ వ్యాప్తంగా చేపట్టిన విజయ సంకల్ప యాత్రల్లో భాగంగా తెలంగాణలో 5 యాత్రలు జరుగుతున్నాయని ఇందులో వేలాదిగా ప్రజలు,యువత, రైతులు తరలి వస్తున్నారని అన్నారు.దేశ అభివృద్ధి అణగారిన వర్గాల అభివృద్ధి మోడీ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ప్రజలు నమ్ముతున్నారని అన్నారు. మోడీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల పట్ల ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందన్నారు.గత ప్రభుత్వం చేసిన మోసాలు మళ్ళీ కాంగ్రెస్ చేసిన మోసాలు తెలంగాణ ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. ప్రజలు కుటుంబ పార్టీలను నమ్మరని, ప్రజలు రామరాజ్యం రావాలని కోరుకుంటున్నారని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో మళ్ళీ మోడీ ప్రధాన మంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని,మూడవ సారి మోడీ ప్రధాని కావడం ఖాయమన్నారు.ముఖ్యంగా తెలంగాణా నుండి అత్యధిక సీట్లు గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు,డివిజన్ నాయకులు,వివిధ మోర్చల నాయకులు,కార్యకర్తలు అభిమానులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే లాస్య నందిత మృతి బాధాకరం

- ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ఎంతో భవిష్యత్తు కలిగిన కంటోన్మెంట్ యువ ఎమ్మెల్యే, స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే సాయన్న కుమార్తె లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో అకాల మృతి చెందటం ఎంతో బాధాకరమన్నారు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ. ఆమె మృతి పట్ల తీవ్ర ద్రిగ్భాంతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఎమ్మెల్యే నందిత తండ్రి స్వర్గీయ సాయన్నతో నాకు సన్నిహిత సంబంధం ఉండేదని,ఆయన గత ఏడాది ఇదే నెలలో స్వర్గస్థులవడం, నందిత కూడా ఆకస్మికంగా ఫిబ్రవరి నెలలోనే మృత్యువాత పడడం అత్యంత విషాదకరమన్నారు.ఎంతో గొప్ప రాజకీయ భవిష్యత్ ఉన్న యువ ఎమ్మెల్యే రోడ్డు ప్రమాదంలో మరణించడం తీవ్ర విషాదమని,ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని, ఆమె కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి,ఎమ్మెల్యే గాంధీ వ్యక్తం చేశారు.





# దేశ భవిష్యత్తు కోసం బిజెపికి ఓటు వేయండి: కిషన్ రెడ్డి

**మంచిర్యాల, విశాల భారతి:** వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో దేశ భవిష్యత్తు కోసం ఓటు వేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. విజయ సంకల్ప యాత్రలో భాగంగా బెల్లంపల్లి పట్టణం కాంటా చౌరస్తా వద్ద నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ అని చూడకుండా దేశం కోసం ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. 9 సంవత్సరాల పాలనలో బిజెపి దేశాన్ని అగ్రస్థానంలో ఉంచిందని ప్రతి బీదవాడికి న్యాయం జరిగేలా చేసే ఒకే ఒక పార్టీ భారత జనతా పార్టీ అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొయ్యల ఏమాజీ, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు





# టైలరింగ్ శిక్షణతో మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలి

- ఎల్ఈడిపి శిక్షణ ప్రారంభోత్సవం
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నాబార్డ్ ఏజీఎం మనోహార్ రెడ్డి



**రాజన్న సిరిసిల్ల, విశాల భారతి:** నాబార్డ్ వారి సౌజన్యంతో జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టైలరింగ్ శిక్షణ,మిల్లెట్ ఆదారిత ఆహార ఉత్పత్తుల శిక్షణను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికఅభివృద్ధి సాధించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నాబార్డ్ ఏజీఎం మనోహర్ రెడ్డిలు మహిళలకు పిలుపునిచ్చారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ అర్బన్ మండలంలోని అనుపురం గ్రామంలో నాబార్డ్ వారి సౌజన్యంతో జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో టైలరింగ్ లోని వివిధ మాటల్లో శిక్షణ కార్యక్రమం తోపాటు మిల్లెట్ ఆధారిత ఆహార ఉత్పత్తుల పైన ఎల్ఈడీపీ శిక్షణ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,నాబార్డ్ ఏజీఎం మనోహార్ రెడ్డి,అడిషనల్ కలెక్టర్ గౌతమి,డిఆర్ డిఏ శేషాద్రి లు ప్రారంభించారు. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ అనుపురం, చింతల్తానా,రుద్రారం, కొడముంజ, నీలోజుపల్లి గ్రామాలలోని 240మంది స్వశక్తి మహిళలకు ఇందులో 180మంది మహిళలకు అడ్వాన్సుడ్ ఫ్యాషన్ డిజైనింగ్ పైన శిక్షణతో పాటు వారికి మార్కెటింగ్ చేసుకునే విధానాలను బ్రాండింగ్ కల్పించే విధానాలను 20రోజుల శిక్షణలో తెలియజేయడం జరుగుతుందన్నారు. అలాగే 60మంది రుద్రారం,అనుపూరం గ్రామాల నుండి మిల్లెట్ ఆధారిత ఉత్పత్తుల పైన రాగి లడ్డు మిల్లెట్ ఉప్మా మిల్లెట్ జావా మిల్లెట్ బాత్ మరియు మిల్లెట్ మాల్ట్ వీటి ద్వారా మంచి ఫైబర్ కంటెంట్ ఉండటం వలన మార్కెట్లో వీటికి మంచి డిమాండ్ గుర్తింపు ఉందనీ వీరిలో 45మంది మహిళలను హైదరాబాద్ లో గల ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్ సెంటర్ కు క్షేత్ర పర్యటనకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శేషాద్రి, ఏపీడీలు, జడ్పీ చైర్పర్సన్ అరుణ, జెడ్పిటిసి, ఎంపీటీసీ,ఎంపీపీలు పాల్గొన్నారు.



# టీ ఆర్ ఎస్ ఎం ఏ మండల అధ్యక్షుడిగా మదన్ సురేష్

**ధర్పల్లి, విశాల భారతి:** ధర్పల్లి మండల కేంద్రంలో నూతనంగా ఎన్నుకోబడిన తెలంగాణ రికాగ్నాయిడ్ స్కూల్ మేనేజ్మెంట్ ఆర్గనైజేషన్ (TRSMA) మండల అధ్యక్షుడిగా మదన్ సురేష్ (శ్రీ మేధ హైస్కూల్), కార్యదర్శిగా జె.దత్తాద్రి (శారద విద్యానికేతన్), క్యాషియర్ గా ఇంజపురం మహేందర్ (సన్ షైన్ స్కూల్), సహాయ కార్యదర్శిగా టి.పోశెట్టి (సాయికిరణ్ స్కూల్) లు, ఈసీ మెంబర్స్ గా జి. సాయి కృష్ణ, కె.రాజు రెడ్డి, బి.ఏ. శ్రీకాంత్, ఎం.మాన్ సింగ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



# ఆరోగ్య కేంద్రం శంకుస్థాపనలో పాల్గొన్న మంత్రి

**నారాయణఖేడ్, విశాల భారతి:** జరాసంఘం మండలం బర్దిపూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శంకుస్థాపనలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా కలెక్టర్ క్రాంతి, జహీరాబాద్ మాజీ ఎంపీ సురేష్ కుమార్ షట్కార్ పాల్గొన్నారు.



# పాఠశాలకు స్థలం చూపండి

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్ లోని మండల్ పరిషత్ ప్రాథమిక పాఠశాల కోసం స్థలం కేటాయించాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని స్థానిక నాయకులు కోరారు. పాఠశాల నిర్మాణం కోసం ప్రధాని నిధుల నుంచి రూ.54లక్షలు మంజూరయ్యాయని, వచ్చే నాలుగు సంవత్సరాలు ప్రతి యేటా 50 లక్షలు మంజూరు అవకాశం ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. రంగారెడ్డి జిల్లాలో ఉన్న కేవలం రెండు పాఠశాలలే పీఎంశ్రీ పథకానికి ఎంపికయ్యాయని తెలిపారు. ఇప్పుడున్న భవనం కేవలం 150 గజాల్లో నిర్మితమై ఉందని, ఈ నిధులను వినియోగించులేని పరిస్థితి నెలకొన్నదన్నారు. రెండు ఎకరాల స్థలం కేటాయిస్తే పాఠశాల నిర్మాణం చేసుకోవచ్చని అన్నారు. గ్రామస్తుల వినతికి ఎమ్మెల్యే రంగారెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. వెంటనే స్థలం చూపాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు వెల్లడించారు. అదే విధంగా గతంలో సంఘీ నగర్, తొర్రూర్ నుంచి ఇంజాపూర్ మీదుగా నడిచే బస్సు సర్వీస్ ను పునరుద్దరించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, గుండా ధనరాజ్, రేవల్లి యాదగిరి, మేతరి దర్శన్, నక్క శివలింగం, కాకుమాను సునీల్, బాలరాజ్, ధనరాజ్, బొక్క వంశీధర్ రెడ్డి, మల్లెల మైసయ్య తదితరులు పాల్గొన్నారు.



# సేవలందించిన సిబ్బందికి పండ్ల పంపిణీ

**మందమర్రి టౌన్, విశాల భారతి:** సమ్మక్క సారలమ్మ జాతరలో భక్తులకు సేవలందించిన జాతీయ సేవాపథకం వాలంటీర్స్, సిబ్బందికి లయన్స్ క్లబ్ వారు పండ్లు, మంచి నీటి బాటిళ్లను పంపిణీ చేసారు. గత మూడు రోజులుగా ఆర్కే 1 సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద సమాజ సేవలో పాల్గొంటున్న జాతీయ సేవాపథకం వాలంటీర్స్ విద్యార్థులకు, సిబ్బందికి లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల గౌతమి ప్రెసిడెంట్ లయన్ భీమ మల్లేష్ ఆధ్వర్యంలో శుక్రవారం భక్తులకు సేవలందిస్తున్న 100 మంది కి పండ్లు, మంచినీటి బాటిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ లయన్ చంద్రమోహన్ గౌడ్ ఉదారి, క్లబ్ సభ్యులు లయన్ అనిల్ రావు, మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డుపై రెడీ మిక్స్ వేయించిన ట్రాఫిక్ సి ఐ.

**మేడ్చల్ ,విశాలభారతి:** నాగారం మున్సిపాలిటీ పరిధి రాంపల్లీ క్రాస్ రోడ్డు వద్ద రోడ్డు పాడు అయిపోయి పాదచారులు వాహనదారులు ఇబ్బందులూ పడుతున్నారు.ఈ విషయంపై స్పందించిన కుషాయిగూడ ట్రాఫిక్ సి ఐ రఘువీర్ రెడ్డి గురువారం రాత్రి పాడు అయిపోయిన రోడ్డుపై తాన సిబ్బందితో రెడీ మిక్స్ వేయించారు.ఈ విషయంపై స్థానిక నాయకులు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు

# ప్రవేశాల గడువు పొడిగింపు

**సూర్యాపేట, విశాలభారతి:** తల్లిదండ్రులు మరియు విద్యార్థుల విజ్ఞప్తి మేరకు సూర్యాపేట మండల పరిధిలోని ఇమాంపేట ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రవేశాల గడువు తేదీని ఫిబ్రవరి 22వ తారీకు నుండి వచ్చే నెల మార్చి రెండవ తారీకు వరకు పొడిగించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బి.శంకర్ నాయక్ తెలియజేశారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా మనవి చేశారు. ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు అడ్మిషన్లు కోరే విద్యార్థులు www.telanganams.cgg.gov.in అనే వెబ్ సైట్ ను సందర్శించి అప్లై చేసుకోవచ్చని,జనరల్ విద్యార్థులకు రూపాయలు 250 ఫీజు, ఇతర విద్యార్థులందరికీ 125 రూపాయలు ఫీజు ఉంటుందని తెలియజేశారు. సందేహాలకై 9704232375 నెంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చు లేదా పాఠశాలని సందర్శించి తెలుసుకోవచ్చని తెలిపారు.



# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**చిట్యాల, విశాలభారతి:** మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు గా, అధికారులుగా ప్రజా ప్రతినిధులుగా వ్యవహరించారు. విద్యాశాఖ మంత్రిగా సంధ్య, ఎమ్మెల్యేగా హేమంత్ కుమార్,పాఠశాల డైరెక్టర్ గా నగీనా, జిల్లా కలెక్టర్ గా సుష్మ,డీఈవో గా సతీష్ మున్సిపల్ చైర్మన్ గా సంధ్య, ఎమ్ ఈవో గా ఫర్హాన, హెచ్ఎం గా కార్తీక్, ఎస్ఎంసి చైర్మన్ గా ఎం డి కైఫ్, ఉపాధ్యాయులుగా విద్యార్థులు వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థుల కు హెచ్.ఎం కె. కరుణాకర్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలి

**కోహెడ, విశాల భారతి:** సిద్దిపేట జిల్లా కోహెడ మండలం పరివేదలో సమ్మక్క, సారలమ్మను యువ న్యాయవాది జేరుపోతుల కిరణ్ కుమార్ శుక్రవారం దర్శనం చేసుకొని అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది కిరణ్ కుమార్ కి జాతర కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జన జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘము సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పెడిశెట్టి రాజు, నారాయణపూర్ మాజీసర్పంచ్ అన్నవేణి కనుకయ్య, పొన్నం అంజయ్య, చిట్యాల బాల్ రాజ్, రమేష్, పోచయ్య పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది జాతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మంచి నీటి ఎద్దడికి నివారణ చర్యలు చేపట్టాలి

- నెమ్మాది వెంకటేశ్వర్లు సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

**సూర్యాపేట, విశాలభారతి:** రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకోని మంచి నీటి ఎద్దడి నివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటన లో ప్రభుత్వాన్ని కోరారు. ఈ సవంత్సరం తీవ్రమైన ఎండలు ఉండబోతున్నాయని, అధికారులే ముందస్తు హెచ్చికలు చేస్తున్నారని కానీ నీటి ఎద్దడికి తీసుకుంటున్న చర్యలు ఏమిటో ఇప్పటివరకు ప్రభుత్వం నుండీ ఏలాంటి ప్రకటనలు రాకపోవడం శోచనీయమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాలలో కరువు, కాటకాలు మరియు నీటి ఎద్దడికి ప్రత్యేక నిధులు కేటాయింపులు చేయక పోతే ఎలా అని నెమ్మాది ప్రశ్నించారు.
సూర్యాపేట జిల్లాలో పెన్ పహాడ్ మండలంలో ఇప్పటికే కొన్ని గిరిజన ప్రాంతాల్లో మంచి నీళ్ళ కొరకు వ్యవసాయ బోరు బావులు దగ్గర నీళ్ళ కోసం బారులు



తీస్తున్నారని నెమ్మాది అవేదన వ్యక్తం చేశారు.
గత తెలంగాణ టిఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ కొరకు వేల కోట్ల రూపాయలు కేటాయించారని దానిపై వందలాది మంది కార్మికులు పని చేస్తున్నప్పటికి మిర్యాల గూడెం అవంతిపురం ప్రాంతం లో నిత్యంపైపులు లీకేజీల పరిస్థితి ఉందన్నారు. దీంతో మరమత్తులు కొరకు రోజుల తరబడి మరమత్తులు నోచుకోక పోవడం తో మున్సిపాలిటిల్లో ఉన్న స్లమ్ ఏరియాలో పేద వర్గాలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని ఆయన అవేదన వ్యక్తం చేశారు.
సూర్యాపేట పట్టణంలో నిత్యం
మంచి నీటి సరఫరాలో ఎదో రకంగా అంతరాయం కలుగుతుందని తెలిపారు.
అలాగే దోసపాడు, మోతే మండలం నుండి వచ్చే మిషన్ భగీరథ నీటి సరఫరా కు నీటి నిల్వలు లేక పోవడం వల్ల మోతే మండలంలో మిషన్ భగీరథ నీటి సరఫరా చాలా కాలం నుండి గ్రామీణ ప్రాంతాల ప్రజలు నీటి సమస్యను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా సూర్యాపేట జిల్లా కలెక్టర్ స్పందించి నీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి వెంటనే ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయాలనీ నెమ్మాది కోరారు.



## షాపు ఓ పెనింగ్ చేసిన మున్సిపల్ చైర్మన్

**చౌటుప్పల్, విశాలభారతి:** మున్సిపాలిటీ పరిధిలో షాపింగ్ కాంప్లెక్స్ యందు శ్రీ రంజని ఫ్లెక్సీ ప్రింటింగ్ షాప్ ని ఈరోజు మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజుగారు ప్రారంభోత్సవం చేశారు. ఫ్లెక్సీ షాప్ యజమానులు పొట్ట బత్తిని సురేష్ మరియు సూర్య పెల్లి సుధాకర్ గార్లను చైర్మన్ గారు అభినందిస్తూ మాట్లాడుతూ యువకులు పై చదువులు చదువుకొని ప్రభుత్వ ఉద్యోగాల కోసం వేచి చూడకుండా తమ సొంత ఉపాధి మార్గాలని ఎంచుకొని తమ కింద మరో 10 మందికి ఉపాధి చూపిస్తూ చూడాలన్నారు. మరియు చౌటుప్పల్ మున్సిపాలిటీ దినదిన అభివృద్ధి వలన చౌటుప్పల్లో ఉపాధి మార్గాలు అనేక ఉన్నాయన్నారు. కాబట్టి యువకులు తాము సాంకేతిక పరంగా అభివృద్ధి చెందాలని కోరారు.



## చెక్ డ్యాంలు పూర్తి చేయిస్తాను

- అక్రమ ఇసుక రవాణా అడ్డుకుంట
- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

**విశాలాభారతి, అడ్డగూడూరు:** అడ్డగూడూరు:బిక్కేరు వాగులో చెక్ డాంలు పూర్తి చేసి ఈవాగులో అక్రమ ఇసుక రవాణా అడ్డకుంటానని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శుక్రవారం తన స్వగ్రామమైన ధర్మారం గ్రామంలో తను కౌలుచేస్తున్న పొలంను పరిశీలించి పొలం పక్కనే బిక్కేరు వాగులో చెక్ డాం పనులను పరిశీలించారు.వాగులో ఇసుక రవాణా కోసం వేసిన రోడ్డును చూసి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు గతబిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇసుక రవాణాను చూసి కాంగ్రెస్ పార్టీకి ఈ తుంగతూర్తి నియోజకవర్గంలో ఈ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించారు.ప్రజలకు రుణపడి ఉంటూ ఈ ప్రాంత వనరులను కాపాడుతామన్నారు.తదనంతరం గ్రామంలో అబివృద్ధి పై పరిశీలించారు. గ్రామంలో సిసిరోడ్లు, మురుగు కాల్వలు ,పాఠశాల వసతులు, ఐకేపీ నిర్వహణకు స్థలం పరిశీలించారు.గ్రామస్తులను ఆప్యాయంగా పలుకరిస్తూ యోగక్షేమాలు అడిగితెలుసుకున్నారు. అధికారులతో సమీక్షించారు. ఈకార్యక్రమంలో రైతులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత

- అక్రమంగా 20 క్వింటాళ్ల బియ్యం నిల్వ
- నిందితుని అరెస్ట్ చేసిన పోలీసులు
- చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవు - ఎస్పీ చందనా దీప్తి



**నల్లగొండ, విశాలభారతి:** చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని నల్లగొండ జిల్లా యస్.పి చందనా దీప్తి ఐపీఎస్ హెచ్చరించారు. జిల్లా యస్.పి ఆదేశాల మేరకు నమ్మదగిన సమాచారంతో నల్గొండ జిల్లా టాస్క్ ఫోర్స్ టీం నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది సమన్వయంతో నార్కట్ పల్లి పరిధిలో గల ధనలక్ష్మి రైస్ మిల్ ఎదురుగా దోసపాటి వేణు తండ్రి నర్సయ్య నార్కట్ పల్లి కి చెందిన ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 43 బస్తాల్లో ఉన్న 20 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా యస్.పి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న పి.డి.ఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తూ పేద ప్రజలకు అందకుండా పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.
జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలైన గంజా,జూదం బెట్టింగ్,అక్రమ పీడీఎస్ రైస్ రవాణా, లాంటి వాటిని అరికట్టేందుకు నిరంతరం నిఘా పెడుతూ స్పెషల్ డ్రైవ్ లు చేస్తూ విస్తృత స్థాయిలో దాడులు నిర్వహిస్తున్నామని అన్నారు. పేద ప్రజల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పక్కదారి పట్టించిన, ప్రజల ఆహార భద్రతకు భంగం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇలాంటి నేరాలు అలవాటుగా చేస్తున్న వారి పై పిడి యాక్ట్ చట్టం నమోదు చేస్తామని అన్నారు. అక్రమ వ్యాపారాలకు అడ్డుకట్ట వేయడం కోసం నిరంతరం స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తామన్నారు.



## ఆత్మరక్షణకై తైక్వాండో నేర్చుకోవాలి

- గుత్తా అమిత్ రెడ్డి

**నల్లగొండ, విశాలభారతి:** పట్టణంలో ది తైక్వాండో అసోషియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్ట్ ప్రమోషన్ టెస్ట్ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి పాల్గొని ప్రతిభ కనబరిచిన చిన్నారులకు బెల్ట్, మెమొంటోలు అందజేశారు.ఈ సందర్భంగా అమిత్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మ రక్షణకు బాలికలు, మహిళలు తైక్వాండో నేర్చుకోవాలని చిన్నారులు చదువుతో పాటుగా ఆటల్లోనూ రాణించాలని సూచించారు. తైక్వాండోలో జాతీయ స్థాయిలో పథకాలు సాధించి నల్గొండ జిల్లాకు పేరు తీసుకురావాలన్నారు.ఎలాంటి లాభాపేక్ష లేకుండా ఫ్రీగా తైక్వాండో కోచింగ్ ఇస్తున్న ట్రైనర్లని అభినందించారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్ ఆఫీసర్ మక్బూల్ అహ్మద్, నల్గొండ బీసీ బాలికల గురుకుల పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కత్తుల శంకర్, బీఆర్ఎస్ నాయకులు యమా దయాకర్, తైక్వాండో చీఫ్ ఎగ్జామినర్ యూనూస్ కమల్, ఆర్గనైజర్, తైక్వాండో కోచ్ ప్రనీత్ పాల్గొన్నారు.



## కనుల పండుగగా మినీ మేడారం జాతర

**తిరుమలాయపాలెం, విశాలభారతి:** మండల పరిధిలోని కాకరవాయి గ్రామం శివారులో అంగరంగ వైభవంగా రెండేళ్లకు ఒకసారి జరిగే మినీ మేడారం జాతర సమ్మక్క సారలమ్మ ఆలయ నిర్వాహకులు కొత్త పల్లి సరిత మల్సూర్ దంపతులు ఘనంగా ఏర్పాటు చేసి జాతర నిర్వహించారు సమ్మక్క సారలమ్మ గద్దెల పైకి చేరడంతో భక్తజనం ఆలయ ప్రాంగణంలో ముక్కులు చెల్లించుకోవడానికి భక్తుల రద్దీతో కిక్కిరిసిపోయింది అమ్మవార్లకు నిలువెత్తు బంగారం పసుపు కుంకుమ గాజులు వస్త్రాల తో భక్తులు అమ్మ వారుల చెంతకు చేరి కోరిన కోరికలు తీర్చాలి తల్లి అంటూ ప్రత్యేక పూజలు నిర్వహించి కానుకలు ముట్ట చెప్పినారు సమ్మక్క సారలమ్మ ఆలయ నిర్వాహకులు కొత్తపల్లి సరిత మల్సూరు దంపతులు మాట్లాడుతూ కాకరవాయి గ్రామంలో వెలిసిన సమ్మక్క సారలమ్మ లకు గత 13 సంవత్సరాల నుండి ఈ జాతర నిర్మించడం ఎంతో పుణ్యం గా భావిస్తున్నామని వారన్నారు జాతరకు వచ్చిన భక్తులందరికీ మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరపాలి

- కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు

**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లా ఇమాంపేట గురుకుల పాఠశాలలో చదువుతూ మరణించిన విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, విద్యార్థులు మరణాలపై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు డిమాండ్ చేశారు.శుక్రవారం హైదరాబాద్ లోని బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఎస్సి కులాల అభివృద్ధి శాఖా ప్రిన్సిపల్ సెక్రటరి ఎన్.శ్రీధర్ కు కెవిపిఎస్ అధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో ఇద్దరు విద్యార్థుల మృతికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు .ఆ విద్యార్థుల కుటుంబాలను ఆదుకొవల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. పేద కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వైష్ణవి,అస్మిథ ల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని,25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్ రూం ఇల్లు లేదా ఐదు ఎకరాల భూమి ఇవ్వాలన్నరు.సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల జీవితాలకు భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలన్నారు. హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి,కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు బాలపీరు,వైష్ణవి తల్లిదండ్రులు దగ్గుపాటి వెంకన్న, భాగ్యమ్మ హస్మిథ తల్లి ఇరుగు జ్యోతీ తదితరులు పాల్గొన్నారు.



## కోదాడ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం

- 40 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పద్మావతి

**కోదాడ, విశాలభారతి:** పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తానని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి తెలిపారు. శుక్రవారం కోదాడ పట్టణ పరిధిలోని సుమారు 40 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలకు మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీలతో కలిసి శంకుస్థాపన చేశారు. ముందుగా పట్టణంలోని విజయవాడ హైవేపై దుర్గాపురం, కోమరమండ వై జంక్షన్ ల వద్ద స్వాగత ఆర్చి నిర్మాణానికి కోటి రూపాయల పనులకు, శ్రీరంగపురం, బాలాజీ నగర్ లో 2 కోట్ల 86 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద కూడలి అభివృద్ధికి 50 లక్షల రూపాయలతో, చెరువు కట్ట సుందరీకరణకు 8 కోట్ల రూపాయలతో, శ్రీమన్నారాయణ కాలనీలో అమృత్ 2.0 పథకం కింద త్రాగునీటి కొరకు 25 కోట్ల 80 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పట్టణంలో పలు వార్డులో అభివృధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని నిధులైన తీసుకువచ్చి మోడల్ పట్టణంగా తీర్చిదిద్ది ఒక ప్రణాళిక ప్రకారం పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, ఆర్డీవో సూర్యనారాయణ, డీఎం హెచ్వో కోటా చలం, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, కాంగ్రెస్ నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు, పార సీతయ్య, కౌన్సిలర్లు కర్రీ శివ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**కోదాడ, విశాలభారతి:** స్థానిక రంగా థియేటర్ సెంటర్లో సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా కమ్యూనిస్టు రైతు సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం దేశంలో దుర్మార్గమైన పాలన కొనసాగిస్తున్నదని, ఢిల్లీ, పంజాబ్, హర్యానా సరిహద్దుల్లో ఉద్యమిస్తున్న రైతాంగంపై కేంద్ర ప్రభుత్వం అత్యంత పాశవికంగా పోలీసు మిలిటరీ చేత రైతులను దేశద్రోహులుగా చూస్తూ వారిపై దాడి చేయడం కాల్పులు జరపడం అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ కాల్పుల్లో పంజాబ్ కు చెందిన శుభకరణ్ సింగ్ అనే యువరైతు మృతి చెందాడు. గత ఉద్యమ సమయంలో రైతులకు ఇచ్చినటువంటి హామీలు ఏవైతే ఉన్నాయో మద్దతు ధరకు చట్టబద్ధత, స్వామినాథన్ కమిటీ సిఫార్సులాంటి తదితర అనేక హామీలను అమలు చేయకుండా రైతులను ప్రజలను మభ్యపెడుతు మోసంచేస్తున్న సందర్భంగా తిరిగి రైతాంగ రోడ్ల మీదకు వచ్చి నిరసన తెలియజేస్తున్న సందర్భంగా వారిపై తీవ్రమైన దాడి జరపడం ఎక్కడికక్కడ వారిని చిత్రహింసలు గురి చేయడం వారిపై భాష్పవాయుగోళాలు ప్రయోగించడం చాలా దుర్మార్గమన్నారు. ఇకనైనా మోడీ ప్రభుత్వం రైతాంగానికి క్షమాపణలు చెప్పి ఆనాడు రైతాంగానికి ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని లేని పక్షంలో దేశవ్యాప్త రైతాంగ తిరుగుబాటులో మోడీ ప్రభుత్వం కొట్టుకపోక తప్పదన్నారు. చనిపోయిన శుభ కరణ్ సింగ్ కు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు ఉదయగిరి, సిపిఎం పార్టీ రైతు సంఘం జిల్లా నాయకులు వీరాంజనేయులు, దాసరి శ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్కె లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.




## ఎన్నికల శిక్షణ కార్యక్రమం

**సూర్యాపేట, విశాలభారతి:** ఎన్నికలలో ఓటరుని చైతన్యవంతం చేయటం కాలేజీలలో చదువుతున్న విద్యార్థులని నూతన ఓటర్లు గా నమోదు చేయటం లాంటి కార్యక్రమాల పైన, ఓటింగ్ మిషన్ల మీద ఓటింగ్ చేసే విధానం మీద అవగాహన కల్పించడానికి శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ కాలేజీల నుండి వచ్చిన క్యాంపస్ అంబాసిడర్స్ గా నియమించ బడినటువంటి విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడిందని స్వీప్ నోడల్ అధికారి కె అశోక్ తెలిపారు. దీనిలో విద్యార్థులకు, నైతిక ఓటింగ్ ఎలా ప్రోత్సహించాలి కొత్త ఓటర్లు నమోదు చేసుకునే విధానం పాల్పడకుండా ఉండటం కోసం అంబాసిడర్ గా చేయాల్సినటువంటి పనుల గురించి మాస్టర్ ట్రైనర్ రమేష్, పబ్బతి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ లతో వివరించడం జరిగింది. దీనిలో ట్రైనింగ్ నోడల్ అధికారి శ్రీధర్ రెడ్డి అలాగే ఎలక్షన్ సూపర్డెంట్ శ్రీనివాస రాజు , డిఐఓఎస్ కృష్ణయ్య, ప్రతాప్ , సీనయ్య తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా ఆలయ వార్షికోత్సవం

**కోదాడ, విశాలభారతి:** కోదాడ పట్టణంలోని శ్రీరంగాపురం అభయాంజనేయ స్వామి 21వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వనపర్తి రామయ్య ఆధ్వర్యంలో శుక్రవారం భక్తజన సమూహంలో కనుల పండువగ నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు లు శాంతి కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం అన్నదానాన్ని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభయాంజనేయ స్వామి కరుణాకటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వనపర్తి రామయ్య, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు, కందుల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
7
శనివారం,
24.02.2024
హైదరాబాద్



## ఎమ్మెల్యేని కలిసిన ఆలయ నూతన కార్యవర్గం

**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని శ్రీసీతారామచంద్ర దేవాలయాల నూతన కమిటీ కార్యవర్గం మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి శ్రీ సీతారామ చంద్ర గుడి చైర్మన్ బొబ్బలి మురళి గారిని పూలమాలవేసి అభినందించారు .ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ సీతారామాచంద్ర స్వామి దేవాలయా అభివృద్ధిలో నావంతుగా తప్పకుండా పాటి పెడతామని తెలియజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గారికి మంత్రివర్గంలో స్థానం కలగాలని ఆ భగవంతుని వేడుకున్నట్టుగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ పురపాలక చైర్మన్, ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నరసింహ గౌడ్, దేవాలయ ధర్మకర్త చంద్రశేఖర్, గుర్రం వెంకటేష్, పోలోజి శ్రీలత శ్రీనివాస్, తూర్పునూరు నరసింహ, కాంగ్రెస్ నాయకులు పెద్దగోని రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నులు చెల్లించండి

- శంకర్‌పల్లి మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్



**శంకర్‌పల్లి, విశాలభారతి:** గృహ, వాణిజ్య యజమానులు నెలాఖరుకల్లా వార్షిక ఇంటి, వ్యాపార పన్నులను పూర్తిస్థాయిలో చెల్లించాలని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆయన కార్యాలయంలో శుక్రవారం మాట్లాడుతూ పన్నుల వసూళ్లకు ఇళ్లకు, దుకాణాలకు వచ్చే అధికారులకు ప్రజలు సహకరించాలన్నారు. ఇంటి నుంచే ఆస్తి పన్నులు, నల్లా బిల్లులు చెల్లించుకునే వెసులుబాటు కల్పించిందన్నారు. వాణిజ్య వ్యాపార సంస్థలకు సంబంధించి ఆస్తి పన్నులు అధికంగా పెరిగినందుకు కౌన్సిల్ పన్నులు తగ్గించుటకు జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది కానీ, ప్రభుత్వం వారు నిర్ణయం తీసుకోవడానికి జాప్యం ఉన్నందున ప్రస్తుతం ఉన్న పన్నునే వసూలు చేయుటకు సిడిఎంఏ ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత పన్నులు 75% నుండి 100% చెల్లించాలని ప్రజలను కోరారు. ప్రభుత్వం ఆమోదానుసారం పన్నులు తగ్గించబడతాయన్నారు. ప్రస్తుతం పన్నులు చెల్లించినచో 2 శాతం అపరాధ రుసుము నుండి బయట పడవచ్చని తెలిపారు. మార్చి 31లోపు అన్ని రకాల పన్నుల లక్ష్యాన్ని అధిగమిస్తామని కమిషనర్ తెలిపారు.



## బిఆర్ఎస్ ని వీడనున్న కౌన్సిలర్..?

- సంధ్యారాణి అశోక్ కుమార్

**శంకర్ పల్లి,విశాలభారతి:** ఫిబ్రవరి 23 శంకర్‌పల్లి మున్సిపాలిటీకి చెందిన మాజీ జడ్పీటిసి, 2వ వార్డ్ కౌన్సిలర్ సంధ్యారాణి అశోక్ కుమార్ బి ఆర్ ఎస్ పార్టీని వీడనున్నారా? అనే సందేహాలు ఇప్పటికే మొదలయ్యాయి. శుక్రవారం వికారాబాద్ జడ్పీ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి దంపతులను నగరంలోని ఆమె నివాసంలో కౌన్సిలర్ దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. కౌన్సిలర్ కాంగ్రెస్ లో చేరిక కొన్ని రోజులు ఆగాల్సిందే. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ మహమ్మద్ ఎజాస్ ఉన్నారు.




## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**శంకర్‌పల్లి, విశాలభారతి:** గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ వినాయక్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి ఎరువగూడ గ్రామానికి చెందిన కుసుమగళ్ళ వెంకటేష్ (31) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తుండేవాడు. 22వ తేదీ గురువారం రాత్రి పల్సర్ బైక్ పై మన్ సాన్ పల్లి గ్రామంలో జరిగిన డిన్నర్ కి వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా ఫతేపూర్ బ్రిడ్జి దగ్గర గుర్తుతెలియని వాహనం ఢీకొనగా తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు మృతుడి భార్య స్వాతి శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## ప్రజావాణిలో వినతుల వెల్లువ

### 1,203 దరఖాస్తులు వచ్చాయని వెల్లడి

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు నుంచి విశేష స్పందన లభిస్తోంది. శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 1,203 దరఖాస్తులందాయి. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించడానికి ప్రజాభవన్ లో 16 కౌంటర్లు ఏర్పాటు చేశారు. రెవెన్యూ , పోలీస్ , మున్సిపల్ , పౌరసరఫరాల శాఖ, పంచాయతీ రాజు, ఆరోగ్య శాఖ, ఉపాధి, విద్య, ఎసి.ఎస్టి ,బి.సి, మైనార్టీ, మహిళా శిశు సంక్షేమ శాఖ, వ్యవసాయ పశుసంవర్థక శాఖ, పరిశ్రమలు, అటవీ, విద్యుత్, నీటిపారుదల, దేవాదాయ తదితర పలు శాఖలకు సంబంధించి ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలు



తమ అర్జీలను అధికారులకు అందచేయడానికి సులభతరం చేశారు. ప్రజావాణి ప్రత్యేక అధికారి, సీడీఎంఏ దివ్య, ఇతర అధికారులు ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు స్వీకరించారు. ప్రజల నుంచి అందిన దరఖాస్తులను తగు చర్య కోసం సంబంధిత శాఖలకు పంపిచడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

## కాస్త మా గ్రామం వైపు చూడండి

- ప్రకటన చేస్తున్నారు కానీ రహదారులు మాత్రం లేవు
- సొంత ఖర్చులతో రోడ్డు వేసుకుంటున్న సుందరయ్య నగరం గిరిజన వాసులు

**పినపాక, విశాలభారతి :** జానంపేట గ్రామపంచాయతీ పరిధిలోని సుందరయ్య నగరం గిరిజన గ్రామంలో సుమారు 70 కుటుంబాల వారు గత 30 ఏళ్లుగా ఎటువంటి రోడ్డు సౌకర్యం లేకుండా జీవిస్తున్నట్లు గ్రామ పెద్ద మడివి రమేష్ తెలిపారు. ప్రభుత్వాలు మారిన తమ గ్రామ అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామాన్ని పట్టించుకున్న నాధుడే కరువయ్యారని ఆరోపించారు. తమ గ్రామం లో గిరిజనులు జీవిస్తున్నప్పటికీ ఐటిడిఎ అధికారులు కానీ ఓట్లు వేసి గెలిపించిన ప్రభుత్వాలు గాని తమ



గ్రామానికి నిధులు కేటాయించలేదన్నారు. తమ గ్రామాన్ని అభివృద్ధి పరచడంలో వివక్షత చూపించారని అన్నారు. ఎన్నిసార్లు సంబంధిత అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ తమ గోడు వినిపించుకునే నాధుడు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు నిధులు మంజూరు చేసామని చెపుతున్నారు కానీ రోడ్డు వేయకుండా ఆ నిధులు ఏమయ్యాయో ప్రశ్నార్థకంగా ఉందని ఆరోపించారు.ఎవరో వస్తారు అభివృద్ధి చేస్తారని ఎదురు చూడకుండా రోడ్లు తమ సొంత ఖర్చులతో ఇంటింటికి డబ్బులు వసూలు చేసి తమ గ్రామానికి రోడ్డు వేసుకుంటున్నట్లు మడివి రమేష్ తెలిపారు. వెయ్యని రోడ్లకు కూడా బిల్లు చేసుకుంటున్న ప్రస్తుత సమాజంలో తమ గ్రామాన్ని పంచాయతీ గాని ,మండల అధికారులు కానీ జిల్లా అధికారులు కానీ పట్టించుకునే వారు లేకపోవడంతో తమ గ్రామ అభివృద్ధి అగమ్య గోచరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సుందర నగరం గ్రామస్తులు కుంజా ఆదయ్య, సోడి గంగయ్య, మడివి దేవయ్య, కుర్సం లక్ష్మయ్య, సోడి రామయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు

## మద్యంపై పోరు గర్జన

- సిండికేట్ వ్యవహారంపై ఆగ్రహం
- బెల్ట్ షాపుల నిర్మూలనకై ప్రచార జాత
- మహా జన సమితి ఆదివాసి మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రమణ కుమారి



**భద్రాచలం, విశాలభారతి:** ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా జరుగుతున్న మద్యం వ్యాపారంపై అధికారులు స్పందించకపోవడం సోచనీయమని మహాజన సమితి ఆదివాసి మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కంగాల రమణకుమారి ఆవేదన వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆమె ఓ ప్రకటనలో మాట్లాడుతూ ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా మద్యం మాఫియా చెలరేగిపోతున్నారని దీనికి చరమగీతం పాడేందుకు మద్యంపై పోరుగర్జన ప్రచార జాత నిర్వహించడం జరుగుతుందని స్థానికంగా ఉన్న ఐటీడీ పిఓకి భద్రాచలం పుణ్యక్షేత్రంలో భక్తులకు ఆటంకం కలిగిస్తున్న తీరుని దేవస్థానం ఈఓ దృష్టికి అలాగే ఎక్సైజ్ సూపర్డెంట్ కి జిల్లా కలెక్టర్ కి జరుగుతున్న మద్యం అక్రమ దందాను తేటతెల్లమయ్యే విధంగా ఉద్యమం నిర్మిస్తున్నామని బెల్ట్ షాపుల తీరును ఎండ కడతామని. ప్రజలకు జరుగుతున్న అన్యాయంపై తిరుగుబాటు మొదలవుతుందని ఆమె తెలిపారు. చట్టాలను ఉల్లంఘించి బినామీలు రాజ్యమేలుతున్నారని ఆమె ఆరోపించారు.





**శంకర్ పల్లి, విశాలభారతి:** సీపి ఎస్ విధానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రద్దు చేస్తారని పూర్తిగా నమ్ముతున్నాం,తాహేర్ అలి రంగారెడ్డి జిల్లా సి పి యస్ అధ్యక్షులు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మంత్రి శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబుని, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోదండరామ్ ని కలిసి సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి 1980 పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారికి మాట్లాడుతూ 2004 తరువాత నియామకం ఐన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని ప్రవేశ పెట్టడం వల్ల సుమారు 30 సంవత్సరాల పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుస్తూ ప్రజా పాలనలో క్రియాశీలక పాత్ర పోషించిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ అనంతరం వృద్ధాప్యంలో పెన్షన్ సౌకర్యం లేక ఆర్థిక,ఆనారోగ్య సమస్యలతో మానసిక ఆందోళనకు గురి అవుతున్నారని, మరణించిన,పదవీ విరమణ పొందిన సి.పి.ఎస్ ఉద్యోగుల కుటుంబాల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉదని వెంటనే సి.పి.స్ విధానం రద్దు చేసి ఆయా కుటుంబాలకు పెన్షన్ సౌకర్యం కల్పించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాగవెల్లి ఉపెందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, లింగమల్ల దర్శన్ గౌడ్ ,సురేందర్ సింగ్ ఠాగూర్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దొంతి రెడ్డి పంకజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు

**సికింద్రాబాద్, విశాలభారతి :** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా, 21 ఫిబ్రవరి 2024 భాషాశాస్త్ర విభాగం, (UCASS, OU) ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ బాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఆహ్వానిత అతిథులు డా.బి.ఆర్.అంబేద్కర్ యూనివర్సిటీ అర్జెంట్ ప్రొపెసర్ డాక్టర్ వి.వెంకటేశ్వర్లు, ఓయూ తెలుగు విభాగం హెడ్ ప్రొఫెసర్ డా.సాగి. కమలాకర్ శర్మ సభను ఉద్దేశించి మాట్లాడుతూ. సంస్కృతిని పరిరక్షించడానికి మరియు అభివృద్ధి చేయడానికి మరియు అన్నింటినీ ప్రోత్సహించడానికి భాషలలో మాతృభాష యొక్క ప్రాముఖ్యత మరియు ఔచిత్యాన్ని వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా భాష నశిస్తే సంస్కృతి, సంప్రదాయాలు, పద్ధతులు కూడా పోతాయి అంటు సున్నితంగా హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. సి.గణేష్ మాట్లాడుతూ. మాతృభాషను విస్తృతంగా వినియోగించుకోవడం, పరిరక్షించడం, ప్రచారం చేయడం అందరి బాధ్యత అని అన్నారు. ఈ సందర్భంగా బాషాశాస్త్ర హెడ్ డా.సి.ఎస్.స్వాతి మాట్లాడుతూ.. భాషా వైవిధ్యంపై ప్రస్తావిస్తూ మరిన్ని భాషలు కనుమరుగవుతున్న కొద్దీ ముప్పు పొంచి ఉందన్నారు.



## పోస్టర్స్ ఆవిష్కరణ

**సికింద్రాబాద్, విశాలభారతి:** విజ్ఞాన దర్శిని,ఉస్మానియా వామపక్ష విద్యార్థి సంఘాలు ఈ నెల 29న, జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా వైజ్ఞానిక సభ పోస్టర్స్ శుక్రవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ. ఏ సమాజమైనా దేశమైనా సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధి ద్వారా మరియు వైజ్ఞానిక దృక్పథం అభివృద్ధి ద్వారా మాత్రమే సాధ్యమవుతుందన్నారు. కానీ నేడు దేశంలో మనువాద పాలకులు సైన్స్ వైజ్ఞానిక దృక్పథాన్ని దెబ్బతీస్తూ మూఢత్వాన్ని పెంపొందించే కార్యక్రమాలు చేస్తున్నారు చరిత్రలో మొట్టమొదటిసారి ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ ప్రభుత్వ సైన్స్ సంస్థలను మూసివేస్తున్నారు సైన్స్ కు నిధుల కోత విధిస్తున్నారని, మరొకవైపు గోమూత్రంతో రోగాలు తగ్గుతున్నాయని పురాణాల్లోనే సైన్స్ ఉందని ప్రజల్లో మూఢత్వాన్ని పెంపొందించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51 ఏహెచ్ లో చెప్పినట్లు వైజ్ఞానిక దృక్పథం వైజ్ఞానిక పరిశీలన స్ఫూర్తి మానవాదం పెంపొందించడం పౌరుల ప్రాథమిక బాధ్యత అందరము వైజ్ఞానిక దృక్పథాన్ని పెంపొందించాలని సూచించారు. ఈనెల 29న, జాతీయ సైన్స్ దినోత్సవం ఉండడమే కాకుండా సైన్స్ కోసం ఎన్నో త్యాగాలు చేసిన మానవ జీవన గమనాన్ని విప్లవాత్మకమైన మార్పులు తిప్పిన ఆవిష్కరణలు చేసిన సైంటిస్టులు మెండలీ ఎడిషన్, డార్విన్ గెలీలియో, కోపర్నికస్ వంటి వారు జన్మించిన నెల కాబట్టి విజ్ఞాన దర్శిని సైన్స్ మాసోత్సవంగా నిర్వహిస్తూ విజ్ఞాన యానం పేరుతో తెలంగాణలోని 20 జిల్లాల్లో 50 విద్యాసంస్థల్లో 25 వేలమంది విద్యార్థిని విద్యార్థులు యువతకు వైద్యానిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. పోస్టర్ ఆవిష్కరణలో విజ్ఞాన దర్శిని కోర్ టీం నాయకులు శోభారాణి విద్యార్థి సంఘాల నాయకులు PDSU నాగేశ్వర్ రావు,SFI రవి నాయక్ AISF నెల్లి సత్య PDSU సుమంత్,AMSA సైదులు నాయకులు ఉదయ్ కుమార్, శ్రీకాంత్,రామటెంకి శ్రీను, పాల్గొన్నారు.

## రెండేండ్లలో ఎస్ఎల్ బీసీ పూర్తి!

- శ్రీశైలం ఎడమ గట్టు కాల్వపై ప్రభుత్వం దృష్టి
- గొప్ప ప్రాజెక్టుగా వర్ణించిన ఇరిగేషన్‌మంత్రి ఉత్తమ్
- ప్రాజెక్టు పూర్తి చేయాలని పట్టు బట్టిన మంత్రి కోమటిరెడ్డి
- కీలక నిర్ణయం తీసుకున్న రేవంత్‌రెడ్డి సర్కార్
- త్వరలోనే నెరవేరనున్న నల్గొండ రైతుల కల



**ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలు కలల సౌధంగా భావించే శ్రీశైలం లెఫ్ట్‌బ్యాంక్ కెనాల్ ( ఎస్ఎల్‌బీసీ) ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రాజెక్టు పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి రెండేండ్లలో పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. గత ప్రభుత్వం ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టుగా తీసుకుని పూర్తిచేయాలని రేవంత్ రెడ్డి సర్కార్ భావిస్తోంది.**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2005లో శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ(ఎస్ఎల్‌బీసీ) పనులను అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభించారు. 2010 నాటికి పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని జిల్లాలోని 3.5 లక్షల ఎకరాలకు సాగు నీరు, 250 గ్రామాలు పైగా తాగునీరు అందుతుంది. మొదట ప్రాజెక్టు వ్యయం రూ.1,925 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభం కాగా.. తర్వాత అది రూ.3,152.72 కోట్లు, అనంతరం రూ.4,200 కోట్ల అంచనాకు చేరింది. ఈ వ్యయంతో 2020 అక్టోబరు వరకు పనులు పూర్తి చేయాల్సి ఉంది. కానీ పాలకులు నిర్లక్ష్యం చేయడంతో ఎక్కడ వేసినా గొంగడి అక్కడే అన్న చందంగా తయారైంది.

### కాళేశ్వరం కంటే ముందే..

కాళేశ్వరం ప్రాజెక్టు కంటే ముందుగానే ఎస్ఎల్బీసీ ప్రాజెక్టుకు అడుగులు పడ్డాయి. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు పనులను పూర్తిగా పక్కన పెట్టేశారన్న వాదనలు వినిపించాయి. వాస్తవానికి ఉత్తర తెలంగాణతో పోల్చుకుంటే.. నల్లగొండ జిల్లాలో ఇటు తాగునీరు.. అటు సాగునీరు సమస్య తీవ్రంగా ఉంటుంది. ఈ నేపథ్యంలోనే ఎల్ఎల్బీసీ పనులను టన్నెల్-1, టన్నెల్-2 గా విభజించారు. టన్నెల్-1 మొత్తం 43 కిలోమీటర్లు కాగా, టన్నెల్-2 పొడవు 7.25 కిలోమీటర్లు. అయితే ఇప్పటికే టన్నెల్ 2 పనులు పూర్తయ్యాయి. ఇంకా లైనింగ్ పనులు చేయాల్సి ఉంది. ఇటీవల సెక్రటేరియట్ లో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నతాధికారులతో ఎస్ఎల్‌బీసీ, డిండి ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో పాటు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు రాజగోపాల్ రెడ్డి, బాలు నాయక్, జైవీర్ రెడ్డి, బి.లక్ష్మారెడ్డి, వేముల వీరేశం, ఈఎన్సీ(జనరల్) జి.అనిల్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. త్వరితగతిన ఎస్ఎల్‌బీసీ కాల్వ పనులు పూర్తి చేయాలని సూచించారు. శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ (ఎస్ఎల్‌బీసీ), డిండి ప్రాజెక్టుల పనులను సత్వరంగా పునరుద్ధరించి, రెండేండ్లలోగా పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, కానీ తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టుగా తీసుకుందని ఆయన స్పష్టం చేశారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు సొరంగ మార్గం పది కిలోమీటర్ల తవ్వకం జరపాల్సి ఉందని ఆయన అన్నారు. రెండేండ్ల సొరంగ మార్గం పనులు పూర్తి చేస్తామని నిర్మాణ సంస్థలు అంటున్నాయని, ఆ మేరకు గడువు పెట్టుకుని పనులు చేయాలని సూచించారు. పనులను వేగవంతం చేసేందుకు అధికారులతో కమిటీ వేయాలని నీటిపారుదలశాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జాను మంత్రి ఉత్తమ్ ఆదేశించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com



శనివారం,
24.02.2024
హైదరాబాద్

vishalabharathi Telugu Daily



# దుబాయిలో ఏ ఎఫ్ ఎం ప్రాపర్టీస్ ప్రెజెంట్స్ గామా అవార్డ్స్

దుబాయ్‌లో ఏ ఎఫ్ ఎం ప్రాపర్టీస్ ప్రెజెంట్స్ గామా తెలుగు మూవీ అవార్డ్స్ 4th ఎడిషన్ అంగరంగ వైభవంగా జరగనుంది. మార్చి 3న దుబాయ్ లోని జబీల్ పార్క్ లో ప్రెస్టీజియస్ గా ఏ ఎఫ్ ఎం ప్రాపర్టీస్ ప్రెజెంట్స్ గామా అవార్డ్స్ వేడుక నిర్వహించనున్నారు. ఏ ఎఫ్ ఎం ప్రాపర్టీస్ సారథ్యంలో గామా అవార్డ్స్ చైర్మన్ కేసరి త్రిమూర్తులు గారు ఈ వేడుకను నిర్వహించబోతున్నారు. శుక్రవారం ఈ వేడుకకు సంబంధించి కర్టెన్ రైజర్ కార్యక్రమం హైదరాబాదులోని ప్రసాద్ లాబ్స్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జ్యూరీ చైర్మన్ గా వ్యవహరిస్తున్న మ్యూజిక్ డైరెక్టర్ కోటి, జ్యూరీ సభ్యులు విఎన్ ఆదిత్య, రఘు కుంచె, నిర్మాత డీ వీ వీ దానయ్య, దర్శకులు సాయి రాజేష్, ప్రసన్న, హీరోయిన్ డింపుల్ హయతి,గామా అవార్డ్స్ సీఈఓ సౌరభ్, ఏఎఫ్‌ఎం ప్రాపర్టీస్ సుశీల్, ఫణి మాధవ్ కలిసి ఈ అవార్డుకు సంబంధించి ట్రోఫీను లాంచ్ చేశారు. ఈ సందర్భంగా సంగీత దర్శకుడు కోటి మాట్లాడుతూ.."గతంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన గామా అవార్డ్స్ కు అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. మధ్యలో మూడేళ్ల పాటు కోవిడ్ తో పాటు ఇతర కారణాలతో కేసరి త్రిమూర్తులు గారు ఈ వేడుకను నిర్వహించలేకపోయారు. కానీ ఈసారి టాలీవుడ్ లోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ అవార్డ్స్ వేడుకను నిర్వహించబోతున్నారు. 2021, 2022, 2023 లో విడుదలైన చిత్రాలనుంచి బెస్ట్ యాక్టర్(మేల్, ఫిమేల్), బెస్ట్ మూవీ డైరెక్టర్, బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్, బెస్ట్ సింగర్ (మేల్, ఫిమేల్), బెస్ట్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్, బెస్ట్ లిరిక్స్, బెస్ట్ సెలబ్రిటీ సింగర్, వంటి వివిధ కేటగిరీలకు అవార్డ్స్ అందజేయనున్నాం. తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి అతిరథ మహారథులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు" అని చెప్పారు. దర్శకుడు విఎన్ ఆదిత్య మాట్లాడుతూ.."ఈ జ్యూరీలో సభ్యుడిగా ఉండడం చాలా ఆనందంగా ఉంది. కొత్త టాలెంట్ ను ఎంకరేజ్ చేయడానికి త్రిమూర్తులు గారు నిర్వహిస్తున్న ఈ వేడుక తెలుగు చిత్ర పరిశ్రమకు గర్వకారణంగా చెప్పుకోవచ్చు. చాలా జెన్యూన్ గా అవార్డు వేడుకను నిర్వహించబోతున్నాం" అని చెప్పారు. నిర్మాత డివివి దానయ్య మాట్లాడుతూ.."గామా అవార్డ్స్ ఫౌండర్ కేసరి త్రిమూర్తులు గారు ఈ అవార్డ్స్ వేడుకను నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది" అని అన్నారు. రఘు కుంచే మాట్లాడుతూ.."దేశం కానీ దేశంలో తెలుగువారు గర్వపడేలా ఈ అవార్డ్స్ వేడుకను నిర్వహించడం ఒక తెలుగువాడిగా గర్విస్తున్నాను" అని చెప్పారు. గామా అవార్డ్స్ సీఈవో సౌరభ్ మాట్లాడుతూ.." వేలాదిమంది తెలుగు, తమిళ, మళయాల సినీ ప్రేమికుల మధ్యలో దుబాయ్ గామా వేదికపై చాలా ప్రెస్టేజియస్ గా ఈ వేడుక నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నాం. నేషనల్ అవార్డ్ విన్నర్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్ సహా టాలీవుడ్ ప్రముఖుల అందరిని ఈ వేడుకకు ఆహ్వానించాం.గామా స్థాపించినప్పటి నుండి.. గామా అవార్డు వేదికకు సహాయ, సహకారాలు అందిస్తూ.. అవార్డు ఫంక్షన్‌ను ప్రసారం చేస్తున్న ఈటీవీ యాజమాన్యానికి ధన్యవాదాలు" అని తెలియచేశారు.

# త్రిష రెమ్యునరేషన్.. ఆచితూచి..

సౌత్ ఇండియాలో స్టార్ హీరోయిన్ గా రెండు దశాబ్దాల నుంచి తిరుగులేని ఇమేజ్ తో దూసుకుపోతున్న అందాల భామ త్రిష. ఈ అమ్మడు కెరియర్ ముగిసిపోయింది అనుకున్న దశలో మరల పొన్నియన్ సెల్వన్ సిరీస్ తో సత్తా చాటి రేసులోకి వచ్చింది. దీంతో వరుసగా అవకాశాలు క్యూ కడుతున్నాయి. బ్యాక్ టూ బ్యాక్ సినిమాలు చేస్తోంది. రెమ్యునరేషన్ పరంగా కూడా అందుబాటులో ఉండటంతో స్టార్ హీరోలకి జోడీగా త్రిషని తీసుకుంటున్నారు. ఈ బ్యూటీ తమిళంలో విజయ్ కి జోడీగా లియో సినిమాలో నటించింది. ఈ మూవీ కమర్షియల్ గా హిట్ అయ్యింది. ప్రస్తుతం అజిత్ తో ఒక సినిమా చేస్తోంది. అలాగే తెలుగులో మెగాస్టార్ చిరంజీవికి జోడీగా విశ్వంభర మూవీలో త్రిష నటిస్తోంది. ఈ సినిమాలో ఆమెది మెయిన్ లీడ్ గా ఉండబోతోంది. ఈ రెండు కూడా పాన్ ఇండియా సినిమాలే కావడం విశేషం. అలాగే మరో రెండు సినిమాలకి సైన్ చేసింది. అవి కూడా ఈ ఏడాదిలోనే ప్రారంభమయ్యే అవకాశం కనిపిస్తోంది. మొత్తం నాలుగు సినిమాలు ప్రస్తుతం చేతిలో ఉన్నాయని చెప్పొచ్చు. స్టార్ హీరోయిన్స్ గా రేసులో ఉన్న వారికంటే ఎక్కువ మూవీస్ త్రిష ఇప్పుడు చేస్తోంది. ఒక్కో సినిమాకి 80 లక్షల నుంచి. 1.2 కోట్ల రెమ్యునరేషన్ ని త్రిష డిమాండ్ చేస్తోందంట. అంటే డేట్స్ బట్టి అలాగే కంటెంట్ బడ్జెట్ విషయాలను పరిగణనలోకి తీసుకొని, రెమ్యునరేషన్ విషయంలో ఆచితూచి అడుగు వేస్తున్నట్లు టాక్. ! ఇప్పుడు ఈమె ఖాతాలోకి మరో మూవీ వచ్చి చేరేలా కనిపిస్తోంది. విక్టరీ వెంకటేష్ తో అనిల్ రావిపూడి మూవీ చేయబోతున్నాడు. దిల్ రాజు ప్రొడక్షన్ లో ఈ సినిమా తెరకెక్కనుంది. ఈ మూవీలో వెంకటేష్ కి జోడీగా త్రిషని ఎంపిక చేయాలని అనుకుంటున్నారు. అదే జరిగితే వెంకటేష్, త్రిష కాంబినేషన్ లో వచ్చే మూడో చిత్రం ఇది అవ్వనుంది. గతంలో వెంకటేష్ తో త్రిష ఆడువారి మాటలకి అర్థాలు వేరులే, నమో వెంకటేశాయా సినిమాలు చేసింది. ఈ రెండు సినిమాలు హిట్ అయ్యాయి. అనిల్ రావిపూడి మూవీ కాబట్టి వెంకటేష్, త్రిష కాంబోలో హ్యాట్రిక్ హిట్ మూవీగా మారిన ఆశ్చర్యం లేదు. ప్రస్తుతం త్రిష స్పీడ్ చూస్తుంటే మరో ఐదేళ్ల వరకు ఆమె కెరియర్ లో ఎలాంటి డోకా లేనట్లు కనిపిస్తోంది. సీనియర్ హీరోలకి ఫస్ట్ ఛాయస్ గా ఆమె మారుతోంది.




# కవ్వించే అందాల శ్రీలీల


రాఘవేంద్ర రావు కొత్త పెళ్లి సందడి సినిమా తో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ శ్రీలీల. ఈ అమ్మడు తెలుగు మూలాలు ఉన్న ముద్దుగుమ్మ అయినా కూడా స్టార్ హీరోల దృష్టిని ఆకర్షిస్తుంది. రాఘవేంద్ర రావు పరిచయం చేయడంతో అదృష్టం కలిసి వచ్చి మొదటి సినిమా నిరాశ పరిచినా కూడా వరుసగా ఆఫర్లు దక్కించుకుంది. హీరోయిన్ గా శ్రీలీలకు టాలీవుడ్ లో ధమాకాతో మంచి కమర్షియల్ హిట్ దక్కింది. దాంతో వెంటనే మూడు నాలుగు సినిమాల్లో చేసే అవకాశాలు దక్కించుకుంది. రికార్డ్ స్థాయి పారితోషికం కూడా అందుకుంటూ దూసుకు పోతుంది. ఈ మధ్య వరుసగా శ్రీలీల ఫ్లాప్స్ తో సతమతం అవుతుంది. అయినా కూడా చేతిలో సరిపోను సినిమాలు ఉన్నట్లుగా తెలుస్తోంది. ఒక వైపు షూటింగ్స్ తో బిజీగా ఉండి కూడా మరో వైపు ఇలా ఫోటో షూట్స్ తో అలరిస్తూ ఉంటుంది. అందాల ముద్దుగుమ్మ శ్రీలీల తాజాగా ఇలా లాంగ్ షాట్ లో కన్నుల విందు చేసింది. ఆకట్టుకునే కలర్ ఫుల్ డ్రెస్ లో డిమ్ లైట్ లో శ్రీలీల కెమెరాకు ఫోజ్ ఇచ్చిన తీరు అందరిని ఆకట్టుకుంది. అందాల శ్రీలీల మరింతగా ముందు ముందు స్కిన్ షో చేయాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. తెలుగు కమర్షియల్ హీరోయిన్స్ స్కిన్ షో చేస్తేనే ఆఫర్లు దక్కించుకోగలరు. కనుక శ్రీలీల సోషల్ మీడియాలో కూడా స్కిన్ షో ఫోటోలతో ముందు ముందు కవ్విస్తుందని ఆశిస్తున్నారు.



# లవ్ గురు లిరికల్ సాంగ్



వైవిధ్యమైన కాన్సెప్ట్ మూవీస్ చేస్తూ సౌత్ ఫిలిం ఇండస్ట్రీలో హీరోగా ఓ ప్రత్యేకత తెచ్చుకున్నారు విజయ్ ఆంటోనీ. తన ప్రతి సినిమాను తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు ఈ టాలెంటెడ్ హీరో. విజయ్ ఆంటోనీ తొలిసారి రొమాంటిక్ ఎంటర్ టైనర్ జానర్ లో నటిస్తున్న రోమియో మూవీ తెలుగులో "లవ్ గురు" పేరుతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమాలో మృణాళిని రవి హీరోయిన్ గా నటిస్తోంది. "లవ్ గురు" సినిమాను విజయ్ ఆంటోనీ ఫిలిం కార్పొరేషన్ బ్యానర్ పై మీరా విజయ్ ఆంటోనీ సమర్పణలో విజయ్ ఆంటోనీ నిర్మిస్తున్నారు. వినాయక్ వైద్యనాథన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇవాళ ఈ సినిమా నుంచి 'చెల్లెమ్మవే..' అనే సిస్టర్ సెంటిమెంట్ సాంగ్ ను రిలీజ్ చేశారు. ఈ పాటకు భాష్యశ్రీ లిరిక్స్ అందించారు. భరత్ ధనశేఖర్ సంగీతాన్ని అందించగా..ఆదిత్య ఆర్కే పాడారు. 'చెల్లెమ్మవే చెయ్యి పట్టుకోవే.. నా చెల్లివే..నువు నా చెల్లివే..నేనున్నదే నీ కోసమే..విధి రాసెనే, ఒక రాతనే...ఆ ఆటలో ఎద కృంగెనే..' అంటూ హీరో తన సోదరిని తల్చుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలతో ఎమోషనల్ గా సాగుతుందీ పాట. రొమాంటిక్ ఎంటర్ టైనర్ గా తెరకెక్కుతున్న "లవ్ గురు" సినిమాలో హార్ట్ టచింగ్ సెంటిమెంట్ కూడా ఉంటుందని ఈ పాటతో తెలుస్తోంది. "లవ్ గురు" సినిమాను సమ్మర్ లో విడుదల చేయబోతున్నారు. విజయ్ ఆంటోనీ ఈ సినిమాతో మరింతగా తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారు.



# 'లైన్ మ్యాన్' ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్ రిలీజ్

తెలుగు, తమిళ సినిమాల్లో విభిన్నమైన సినిమాలు చేస్తూ తనదైన ప్రత్యేకతను సంపాదించుకున్న హీరో త్రిగుణ్. ఇప్పుడు ఆయన కన్నడ సినీ ఇండస్ట్రీలోనూ గ్రాండ్ ఎంట్రీ ఇవ్వటానికి సిద్ధమయ్యారు. ఆ సినిమాయే 'లైన్ మ్యాన్'. వి.రఘుశాస్త్రి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ సినిమాను కన్నడ, తెలుగు భాషల్లో విడుదలకు సిద్ధమవుతుండటం విశేషం. మాండ్య ప్రాంతంలోని సమీప గ్రామాల్లోనిఅక్కడి వాతావరణాన్ని చక్కగా ఆవిష్కరిస్తూ కామెడీ ప్రధానంగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ క్రమంలో 'లైన్ మ్యాన్' మూవీకి సంబంధించి ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్‌ను మేకర్స్ సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు. దీనికి ప్రేక్షకుల నుంచి సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. ప్రమోషనల్ కంటెంట్ అందరిలోనూ ఆసక్తిని మరింతగా పెంచింది. ఓ లైన్ మ్యాన్ జీవితంలోని ముఖ్యమైన, ఆసక్తికరమైన అంశాలను ఇందులో ఆవిష్కరించే ప్రయత్నం చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌ను గమనిస్తే రెండు కరెంట్ స్తంభాలతో క్రియేటివ్‌గా డిజైన్ చేయబడింది. ఇక లైన్ మ్యాన్ ఈ స్తంభాలను ఎక్కడానికి ప్రధానంగా ఉపయోగించే నిచ్చెనను మన కథానాయకుడు త్రిగుణ్ పట్టుకుని ఉన్నారు. అలాగే సినిమాలోని ఇతర పాత్రలను కూడా ఈ పోస్టర్‌లో మనం గమనించవచ్చు. వీరి జీవితాలకు, లైన్ మ్యాన్ జీవితానికి ఉన్న సంబంధం ఏంటనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే మరి. 'లైన్ మ్యాన్' ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్‌తో ఇందులో ఎంటర్‌టైన్‌మెంట్ సహా ఇతర ప్రధానాంశాలు ఎలా ఉంటాయో చూడాలనే ఆసక్తి అందరిలోనూ పెరిగింది. ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, కన్నడ భాషల్లో మార్చి 15న గ్రాండ్ రిలీజ్ చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.



# సీక్వెల్ కి పదింతలు బడ్జెట్ ఫిక్స్..!

ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన హనుమాన్ సినిమా వరల్డ్ వైడ్ గా ప్రభంజనం సృష్టించింది. నిరంజన్ రెడ్డి నిర్మించిన హనుమాన్ సినిమా పాతిక కోట్ల బడ్జెట్ తో తెరకెకెక్కింది. 30 కోట్ల ప్రీ రిలీజ్ బిజినెస్ తో రిలీజైన ఈ సినిమా వరల్డ్ వైడ్ గా 300 కోట్ల దాకా వసూళ్లను రాబట్టింది. సంక్రాంతి బరిలో దిగిన ఈ సినిమా ఈ రేంజ్ వసూళ్లను రాబడుతుందని ఊహించలేదు. 30 కోట్లకు 300 కోట్లు వసూళ్లను రాబట్టిన ఈ సినిమా చివర్లో జై హనుమాన్ అంటూ సీక్వెల్ ట్విస్ట్ ఇచ్చారు. ఈ సీక్వెల్ సినిమాపై భారీ క్రేజ్ ఏర్పడిన విషయం తెలిసిందే. హనుమాన్ బ్లాక్ బస్టర్ హిట్ అవ్వడంతో సినిమా సీక్వెల్ పై బడ్జెట్ విషయంలో కూడా ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్లాన్ చేస్తున్నారట. పాతిక కోట్ల బడ్జెట్ తోనే హనుమాన్ సినిమాను అంత మంచి అవుట్ పుట్ తీసుకొచ్చిన ప్రశాంత్ వర్మ జై హనుమాన్ సినిమా కోసం 200 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కించాలని ప్లాన్ చేస్తున్నారు. తక్కువ బడ్జెట్ తోనే ఇంత మంచి అవుట్ పుట్ ఇచ్చిన ప్రశాంత్ వర్మ జై హనుమాన్ కోసం పదింతలు బడ్జెట్ తో భారీ రేంజ్ లో చేస్తున్నారట. అదే జరిగితే జై హనుమాన్ మూవీ ఈసారి ఆడియన్స్ ఎంత అంచనాలు పెట్టుకుంటారో దానికి మించి ఉంటుందని చెప్పొచ్చు. ప్రశాంత్ వర్మ 2025 లోనే జై హనుమాన్ రిలీజ్ అని ప్రకటించినా సినిమా కోసం కాస్త టైం తీసుకోవాలని అనుకుంటున్నాడట. ప్రశాంత్ వర్మ హనుమాన్ తో పాటుగా అధీరా, మహాకాళి సినిమాలు మొదలు పెట్టాడు. ఈ రెండు సినిమాలు పూర్తి చేశాకే జై హనుమాన్ సినిమాను సెట్స్ మీదకు తీసుకెళ్లాలని చూస్తున్నాడు. హనుమాన్ చూసిన ప్రతి ఒక్క ఆడియన్ జై హనుమాన్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాడు. జై హనుమాన్ ఆశించిన రేంజ్ లో ఉంటే మాత్రం అది కూడా ప్రభంజనాలు సృష్టించడం ఖాయమని చెప్పొచ్చు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.